# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 30, జులై 2023 16 పేజీలు



## మొహర్రం మత సామరస్యానికి ప్రతీక



2వ పేజీలో...

# ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆర్‌టిసి అధికారుల చర్యలు

2 లో..



**పల్లె వెలుగులో టి9 - 30 టిక్కెట్ అమలు**

**రూ. 50కే 30 కిలోమీటర్ల దూరం ప్రయాణం**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆదాయాన్ని పెంచుకునేందుకు టిఎస్ఆర్‌టిసి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే పలువురికి ఉచిత బస్‌పాస్‌లు, కొందరికి రాయితీపై బస్సుల్లో ప్రయాణించేందుకు సౌకర్యాలు కల్పించారు. ప్రైవేట్ వాహనాలతో ఆర్‌టిసి ఆదాయానికి గండి పడుతుంది. రోజు రోజుకు ప్రైవేట్ వాహనాల సంఖ్య పెరుగుతుంది. ప్రయాణీకులు కూడా అనుకున్న సమయానికి గమ్యస్థానానికి చేరుకునేందుకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా ఆర్‌టిసి ఆదాయానికి గండి పడుతుంది. ప్రైవేట్ వాహనాల జోరుకు కళ్లెం వేసేందుకే ఆర్‌టిసి నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుడుతుంది.



2 లో..

## ముంపుకు గురైన ప్రాంతాలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

**యుద్ధ ప్రాతిపదికన.. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మత్తులు చేయించాలి**

**రాష్ట్ర బిజెపి ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆకాల, అతివృష్టి వర్షాలతో కరీంనగర్ జిల్లా యావత్తు జలమయమైపోయి అన్ని వర్గాల ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారిపోయిందని, ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం వల్లనే ఎక్కువ నష్టం వాటిల్లిందని, ఇండ్లు కూలీపోయిన బాధ్యులకు 25వేల చొప్పున తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి, రాష్ట్ర బిజెపి ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ మండలం చెల్పూర్, జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, ఇల్లందకుంట మండలంలోని సీతంపేట, పాతర్లపల్లి గ్రామాలలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను ఈటల రాజేందర్, జిల్లా బిజెపి నేతలు ఎర్రబెల్లి సంపత్‌రావు, కంకణాల సురేందర్‌రెడ్డిలు సుడిగాలిలా పర్యటించారు.

## ముంపునకు గురైన మోబిన్ నగర్, సుభాష్ నగర్‌లను సందర్శించిన సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జెన్‌కో యాష్ పాండ్ నాలా నుంచి వచ్చే నీటి వరద వలన ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ముంపునకు గురైన మోబిన్ నగర్, సుభాష్ నగర్‌లను పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు.



2లో...

## పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలి

- ఏ ఇంట్లోనూ నీరు నిల్వ ఉండొద్దు
- మిషన్ భగీరథ, త్రాగునీటి సరఫరా, చెత్త సేకరణపై ఆరా తీసిన కలెక్టర్
- వేములవాడ పట్టణ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త :** వర్షాల నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం ఉదయం వేములవాడ పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌తో కలిసి 20వ వార్డులోని గాంధీనగర్ నుండి టెంపుల్ ఏరియా వరకు, అక్కడి నుండి గాజుల బజార్ వరకు కాలినడకన తిరుగుతూ పారిశుధ్యం, నాలాలు, డ్రైనేజీ క్లీనింగ్ చేస్తున్నారో లేదో పరిశీలించారు. స్వీపింగ్ యాక్టివిటీని పరిశీలించారు.

2లో...



# నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ జీవితంలో కనివిని ఎరగని రీతిలో ఒక్కసారిగా ఉప్పెనలా వర్షాలు కురియడంతో గ్రామాలలో, పట్టణాలలో ఇండ్లు కూలిపోవడం, రోడ్లకు గండ్లు పడడం, చెరువులు, కుంటలు పడడం, కల్వల ప్రాజెక్టు లాంటి మినీ ప్రాజెక్టుకు గండ్లు పడడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సర్వసన్నద్ధం చేసి ప్రత్యామ్నాయ చర్యలు చేపడితే ఇంత వరద నష్టం జరిగి ఉండేది కాదని ఈటల ఆవేదన వ్యక్తం చేసారు. చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ చెల్పూర్ పెద్ద చెరువు వద్దకు తీసుకువెళ్లి, వరద వల్ల జరిగిన నష్టాన్ని ఈటల రాజేందర్‌కు చూపించారు. పెద్ద చెరువు, చిన్న చెరువుకు మధ్యన ఉన్న లింకు కాల్వకు ప్రత్యేక నిధులు కేటాయించి పునః నిర్మాణం చేయాలని సర ్పంచ్ విజ్ఞప్తి చేసారు. మల్యాల, సీతంపేట, జమ్మికుంట హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీలకు యుద్ధ ప్రాతిపదికన శాస్త్రీయంగా చర్యలు చేపట్టి మరోమారు ముంపుకు గురికాకుండా, ప్రజల ప్రాణాలకు ముంపు వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఇది మాటల ప్రభుత్వమని, చేతల ప్రభుత్వం కాదని, ఎప్పుడు ఏ సంఘటనలు జరిగిన తాత్కాలికంగా చర్యలు చేపట్టడం ప్రజలను మభ్యపెట్టడంతో ప్రభుత్వం సరిపెట్టుకుంటున్నదని, అది ప్రభుత్వ చిత్తశుద్దిని శంకిస్తున్నదని ఈటల వాపోయారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వారం రోజులుగా వరద తాకిడికి ముంపు గురైన ప్రాంతాలను ప్రభుత్వం తక్షణమే నష్టాలను అంచనాలు వేయించి చర్యలు చేపట్టాలని ఈటల డిమాండ్ చేసారు.



**హౌసింగ్ బోర్డు ప్రజల ఆగ్రహం...** హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో ఇప్పటికి ఐదుమార్లు రెండు వందల ఇండ్లు మునిగిపోయి, కోట్లాది రూపాయల ఆస్తినష్టం జరిగిందని, ఎన్నిసార్లు నాయకులకు, అధికారులకు విన్నవించిన ఈరోజు వరకు హౌసింగ్‌బోర్డు, అంబేద్కర్ కాలనీలకు న్యాయం జరగడంలేదని, హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు మొరపెట్టుకున్నారు. 2021 అక్టోబర్ మాసంలో అకాలంగా కురిసిన వర్షాలకు కాలనీ అప్పుడు తీవ్రంగా నష్టపోయిందని, రాష్ట్రానికి చెందిన మంత్రులు, నలుగురు ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం వచ్చి నష్టపోయిన కుటుంబాలను పరామర్శించి, కంటితుడుపు చర్యగా నష్టపోయిన కుటుంబాలకు ఇంటికి మూడు వేల రూపాయల చొప్పున సహకారం అందించి చేతులు దులుపుకున్నారే తప్ప ఇంత వరకు చేసిన అభివృద్ధి పనులు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికార పార్టీ నేతలను ప్రశ్నిస్తే మీరు మాకు ఓటు వేసారా.. అని ప్రశ్నిస్తున్నారని, మునిగిన ప్రతిసారి నేతలు, అధికారులు రావడం, పరామర్శించి పోవడం తప్ప మా కాలనీలకు ఒరిగిందిలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. మీకు అన్ని విధాల అండగా ఉంటానని ఈటల రాజేందర్ కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కల్లెపల్లి రమేష్, సునీల్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి..

స్వీపింగ్ యాక్టివిటీని పరిశీలించారు. టెంపుల్ ముంగిట ఉన్న పబ్లిక్ టాయిలెట్ల పరిశుభ్రతను పరిశీలించారు. కోరుట్ల బస్టాండ్ సమీపంలో ఇటీవలే నిర్మాణం పూర్తి చేసిన ఫుట్‌పాత్‌లను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు అమలు తీరును స్థానిక మున్సిపల్ కమిషనర్ అన్వేష్ణ పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. మిషన్ భగీరథ నీరు వస్తుందా...? చెత్త సేకరణ వాహనం రోజూ మీ ఇంటికి వస్తుందా, మీ ఇంట్లో ఎవరికైనా జ్వరాలు ఉన్నాయా అంటూ ప్రజలను ప్రశ్నించారు. భగీరథ నీరు క్రమం తప్పకుండా వస్తుందని, చెత్త సేకరణ వాహనం రోజు ఇంటికి వస్తుందని ప్రజలు తెలిపారు. జ్వరాలు ఎవ్వరికి లేవని సమాధానం ఇచారు. ఇండ్లలో మంచినీరు నిల్వకుండా చూడాలన్నారు. మంచి నీటిలోనే డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారం పట్టణంలోని ప్రతి ఇంటిలో ఉన్న నీటి నిల్వలు లేకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. వారానికి మూడుసార్లు డ్రైడే చేపడితే దోమలు వృద్ధిచెందకుండా దోమ కాటు రాకుండా నియంత్రించవచ్చుని అన్నారు. పరిశుభ్రమైన ఆహారం, తాగునీటిని మాత్రమే ఈ వర్షాకాలం తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే దోమలు కుట్టి డెంగ్యూ వస్తే చాలా కష్టమని, ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ప్రాణహాని ఉంటుందని ఆయన తెలిపారు. డ్రైడేలో భాగంగా ప్రతి మంగళ, శుక్రవారం, ఆదివారం మెప్మా రిసోర్స్ పర్సన్, ఏఎన్ఎంలు ఆశాలు ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యం, కీటక జనిత వ్యాధుల వల్ల కలిగే నష్టాలను వివరించి చైతన్యం చేయాలన్నారు. ఇండ్లలో మంచినీరు నిల్వ ఉంటే వాటిని పారబోయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా డ్రైన్‌లలో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధిచెందకుండా ద్రావణం పిచికారి చేయాలన్నారు. ఉపయోగంలోని బావుల్లో నీరు ఉంటే ఆయిల్ బాల్ వేయాలన్నారు. రెండు వారాలకు ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. వర్షాకాలం ముగిసే వరకు ఇదేవిధంగా చేయాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, జాగ్రత్తలు పాటిస్తూ కాపాడుకోవాలని ఆయన సూచించారు. వచ్చే రెండు నెలల పాటు పారిశుధ్య చర్యలు అత్యంత కీలకమని చెప్పారు. మురుగు కాల్వల్లో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయించాలని సూచించారు. ఖాళీ స్థలాలు, మురుగు నీరు పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.

# ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆర్‌టిసి అధికారుల చర్యలు

మొదటి పేజీ తరువాయి..

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు సకాలంలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్‌టిసి బస్సులను నడపలేకపోతుంది. గ్రామీణ ప్రా ంతాల నుండి ఆశించిన ఆదాయం రాకపోవడంతో తక్కువ ట్రిప్‌లు బస్సులను నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు టిఎస్ ఆర్‌టిసి మరో రాయితీ పథకాన్ని ప్రవేశపెట్టి ఈ నెల 27 నుండి అమలు చేస్తుంది. పల్లె వెలుగులో టి9-30 రాయితీ టిక్కెట్‌ను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అమలు చేస్తున్నారు. ఇంతకు ముందు టి9-60 టిక్కెట్ అమలు చేస్తుండగా ప్రయాణీకులకు ఆర్థిక భారం తగ్గించేందుకు తాజాగా టి9-30 టిక్కెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ టిక్కెట్‌తో ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం కలగనున్నందున ఆర్‌టిసి అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ టిక్కెట్‌కు రూ. 50 చెల్లిస్తే 30 కిలోమీటర్ల పరిధిలో రాను పోను ప్రయాణించే అవకాశాన్ని ప్రయాణీకులకు కల్పించారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఈ టిక్కెట్ చెల్లుబాటు అవుతుంది. పల్లె వెలుగు బస్ కండక్టర్ల వద్ద టిక్కెట్‌లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే వారు టికెట్ ఇస్తారు. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకులందరికీ ఈ రాయితీ పథకం వర్తిస్తుంది. నిత్యం బస్సుల్లో వచ్చి వెళ్లే వారికి ఈ టిక్కెట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. 30 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పక్క రాష్ట్రాలకు సైతం ఈ టిక్కెట్ వర్తిస్తుంది. ఈ టిక్కెట్‌తో ఒక్కొక్కరికి రూ. 10 నుండి 30 వరకు ఆదా అవుతుంది. టిక్కెట్ తీసుకున్న ప్రయాణీకులు తిరుగు ప్రయాణంలో రూ. 20 అదనంగా చెల్లించి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ల్లోనూ ప్రయాణించవచ్చు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ప్రయాణీకులకు టిక్కెట్ నియమ నిబంధనలపై అవగాహన కూడా కల్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్ డిపోలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో కోదాడ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నార్కెట్‌పల్లి, యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట డిపోలు ఉన్నాయి. ఆయా డిపోల పరిధిలో ఈ నెల 27 నుండి ఈ టిక్కెట్‌ను అమలు చేస్తున్నారు. ఇంతకు ముందు టి9-60 టిక్కెట్‌ను పల్లె వెలుగు బస్సుల్లో అమలు చేశారు. మహిళలు, సీనియర్ సిటిజన్‌లకై ప్రవేశపెట్టిన ఈ టిక్కెట్‌ను ఈ నెల 27 నుండి పురుషులకు కూడా వర్తింపజేసేలా ఆర్‌టిసి సంస్థ నిర్ణయించింది. రూ. 100 చెల్లించి 60 కిలోమీటర్ల పరిధిలో రాను పోను ప్రయాణించవచ్చు. ఈ టిక్కెట్‌కు ప్రయాణీకుల ను ండి స్పందన లభించడంతో ఆర్‌టిసి సంస్థ మరో అడుగు ముందుకేసి టి9-30 టిక్కెట్‌ను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దీంతో ప్రయాణీకులకు ఆర్థిక భారం తగ్గనుంది. గత మూడు రోజులుగా పల్లె వెలుగు బస్సుల్లో టిక్కెట్‌ను అమలు చేస్తున్నట్లు ఆర్‌టిసి అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన బస్ షెల్టర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకువస్తే పల్లె వెలుగు బస్సులో ప్రవేశపెట్టిన టి9-30 రాయితీ టిక్కెట్ టి9-60 టిక్కెట్‌లకు ప్రయాణీకుల నుండి మంచి స్పందన లభిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి బస్‌షెల్టర్లు వినియోగంలో లేకుండా అధ్వాన్న స్థితికి చేరాయి. కొన్ని బస్‌షెల్టర్లు ఆలనా పాలనా లేక దెబ్బతిన్నాయి. మరికొన్ని బస్ షెల్టర్లలో ప్రైవేట్ వ్యక్తులు ఉంటున్నారు. కొందరు రైతులు బస్ షెల్టర్లలో ధాన్యాన్ని సమయానుకూలంగా భద్రపర్చుకుంటున్నారు. కొన్ని బస్‌షెల్టర్లు ప్రభుత్వం నిర్మించగా మరికొన్ని బస్‌షెల్టర్లు దాతల సహకారంతో నిర్మించారు. నిరుపయోగంగా ఉండడంతో దాతలు బస్‌షెల్టర్లను నిర్మించి ప్రయోజనం లేకుండా పోతుంది. గ్రామీణ ప్రాంతాలకు సైతం పల్లె వెలుగు బస్సులను నడుపుతూ ఆర్‌టిసి ఆదాయాన్ని పెంచుకుంటూ బస్‌షెల్టర్లను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

# మొహర్రం మత సామరస్యానికి ప్రతీక

మొదటి పేజీ తరువాయి..

- మంత్రి గంగుల

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త: మొహర్రం సందర్భంగా పాత బజార్‌లో పీరిల పండుగ వేడుకలో పాల్గొని మంత్రి గంగుల కమలాకర్ ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగను అందరూ కలిసి మెలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సందర్శకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, కార్పొరేటర్లు బండారి వేణు, తోట రాములు, షర్ఫు, బర్కత్ అలీ, మైనార్టీ నగర అధ్యక్షులు శౌకత్ అలీ, నవాజ్, అజ్మాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాజెక్టు గండిని పరిశీలించిన

# మాజీ ఎంపి వినోద్ కుమార్

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్



**శంకరపట్నం, ప్రభాత వార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వల ప్రాజెక్టు గండిపడడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు, మత్స్య కార్మికులు ఎలాంటి దిగులు చెందవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. శంకరపట్నం మండలం కల్వల గ్రామంలోని కల్వల ప్రాజెక్టు గండిపడిన సమాచారాన్ని తెలుసుకున్న వినోద్ కుమార్ శనివారం కల్వల ప్రాజెక్టు గండిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురిసిన భారీ వర్షాలకు నీటి ప్రవాహం పెరిగి గండి పడడం చాలా బాధాకరమని అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, శంకరపట్నం, వీణవంక మండలాల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో తెలంగాణ సిఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే కల్వల ప్రాజెక్టు పనులకు నిధులు మంజూరుకు అన్ని విధాల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వల సర్పంచ్ దాసారపు భద్రయ్య, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వొడితల సతీష్ బాబు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కూడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, జడ్పిటిసిలు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంట మైపాల్, మాజీ జడ్పిటిసి పొద్దుటూరు సంజీవ రెడ్డి, హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి, రూరల్ సిఐ సంతోష్ కుమార్, కేశపట్నం ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎస్ఆర్ఎస్‌పి రమేష్, శంకరపట్నం, వీణవంక మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన మోబిన్ నగర్, సుభాష్ నగర్‌లను

# సందర్శించిన సిపి

మొదటి పేజీ తరువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జెన్‌కో యాష్ పాండ్ నాలా నుంచి వచ్చే నీటి వరద వలన ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ముంపునకు గురైన మోబిన్ నగర్, సుభాష్ నగర్‌లను పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. జెన్‌కో ఎస్ఇ సూర్య నారాయణ రెడ్డితో మాట్లాడారు. నివాస ప్రాంతంలోకి వరద నీరు రాకుండా చేయడానికి చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు త్వరితగతిన చేయాలని, భవిష్యత్‌లో మరల లోతట్టు ప్రాంతాల వారికి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మరమ్మత్తు పనులు పూర్తి అయిన తరవాత సమాచారం అందిస్తే మళ్లీ వచ్చి పరిశీలించడం జరుగుతుందని అధికారులకు తెలిపారు. సిపి వెంట గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాస రావు, రామగుండం సిఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్, జెన్‌కో అధికారులున్నారు.



# అయ్యా..! మా గోస అసెంబ్లీలో సర్కార్‌కు వినిపించాలే..

### ఈటలకు పంచాయితీ కార్మికుల మొర...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్మికులుగా వివిధ స్థాయిలలో పనిచేస్తున్న కార్మికులు గత 25రోజులుగా చేస్తున్న రిలే నిరహార దీక్షలను రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు పట్టించుకోకపోవడంతో కార్మికులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క గ్రామాలలో పారిశుద్య పనుల నిర్వహణ లేక, ఊర్లు, వాడలు కంపు కొడుతున్న అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర బిజెపి నాయకుడు, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలను సందర్శించడానికి రాగ, వందమందికి పైగా పంచాయితీ కార్మికులు ఈటల రాజేందర్‌ను కలుసుకుని వారి బాధలను ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. పంచాయితీ కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటూ బానిసలుగా చూస్తున్నదని, సరైన పనికి సరైన వేతనం లేదని, తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా పంచాయితీ కార్మికులను గుర్తించే విధంగా ఆగస్టు 3వ తేది నుండి జరిగి శాసనసభ సమావేశాలలో అయ్యా...! మా పంచాయితీ కార్మికుల గోసను అసెంబ్లీలో సర్కార్‌కు వినిపించాలని కార్మికులు చేతిలెత్తి ప్రాధేయపడ్డారు. కార్మికుల న్యాయమైన కొర్కెలను ఆలకించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పంచాయితీ కార్మికులు గ్రామాలలో ఆరోగ్య పరిరక్షణకు దూతలని, మీ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి అసెంబ్లీలో తీసుకెళ్తానని వారికి ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. ఈటల వెంట సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్, ఎర్రబెల్లి సంపత్‌రావు, కంకణాల సురేందర్‌రెడ్డిలు ఉన్నారు.

### కంపు కొడుతున్న గ్రామాలు..

గ్రామ పంచాయితీలలో గత 25రోజులుగా పంచాయితీ కార్మికులు చేస్తున్న రిలే నిరహార దీక్షలతో పారిశుద్య పనులు ఎక్కడిక్కడ నిలిచిపోవడంతో ఒక పక్క పడుతున్న వానలకు, మరో పక్క చెత్త చెదారం మురిగి, మురికికాల్వలు సాఫ్‌చేయక గ్రామాలలో కంపు కొడుతున్నాయని, అనేక గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పంచాయితీ కార్మికుల న్యాయమైన కొర్కెలను సోయితో ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని ఇలాగే రిలే నిరహార దీక్షలు కొనసాగితే గ్రామాలలో మలేరియా, డెంగ్యూ, డయేరియా ఇతర అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పులుల సంరక్షణపై విద్యార్థులకు వ్యాసరచనన పోటీలు

బోథ్, ప్రభాతవార్త:



అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బోథ్ మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి టి ప్రణయ్ మాట్లాడారు. పులుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పులుల అవాసాలను దెబ్బతీయడం వాటితో ప్రమాదకరంగా ప్రవర్తిస్తే తప్ప వాటి వల్ల ఎలాంటి హానీ జరగదన్నారు. అటవీని నరకడం, అడవిని దహనం చేయవద్దని, వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని సూచించారు. విద్యార్థులకు పులుల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఇందులో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఆత్రం సుందర్, వసతి గృహ వార్డెన్ మడావి జైతూ, పీఈటీ సురేందర్, ఫారెస్ట్ బీట్ అధికారి నాగరావ్, జాబీర్ పాల్గొన్నారు.

## నెల కావస్తున్న అందని పింఛన్

వాంకిడి, ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామ పంచాయతీకి రెగ్యూలర్ పోస్టుమెన్ లేకపోవడంతో పింఛన్ దారులకు మరియు ఉపాధి హామీ కూలీలకు డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు గొడిసెల కార్తీక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం రెగ్యూలర్ గా ఉన్న ఖిరిడి పోస్ట్‌మెన్ రిటైర్మెంట్ కావడంతో ఆసిఫాబాద్ మండలం గుండ ఇగ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పోస్ట్‌మెన్‌కి ఖిరిడి గ్రామానికి ఇంచార్జి ఇవ్వడం వలన సమయానికి పింఛన్, ఉపాధిహామీ డబ్బులు ప్రజలకు అందడం లేదు. నెల వరకు కూడా పింఛన్ రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే రెగ్యూలర్ పోస్ట్‌మెన్‌ను నియమించి ప్రజలకు పింఛన్ అందే విధంగా చూడాలని సీపీఎం పార్టీగా డిమాండ్ చేవారు. ఈ కార్యక్రమంలో పింఛన్‌దారులు చంద్రయ్య, లక్ష్మయ్య, రామయ్య, మధుకర్, గంగుబాయి, శంకర్‌బాయి, లక్ష్మి పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ముత్నూర్, మర్కగూడ గ్రామాలలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ శనివారం విసృత్తంగా పర్యటించారు. ముత్నూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లన పరిశీలించారు. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి మర్కగూడ గ్రామానికి వెళ్లి ఇటీవలే మృతి చెందిన కాంబ్లే సోనాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణ ధ్రువీకరణ పత్రం కోసం మీద నుంచి త్వరగా పత్రాలు మున్సిపల్ కార్యాలయానికి ఇవ్వాలని ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ ఫోన్ చేసి కోరారు. అనంతరం మర్కగూడ, బుర్సన్, పటార్, గ్రామాలను కలిపే బ్రిడ్జి గత కొన్ని నెలలుగా తెగిపోయి ఉంది దాన్ని వెంటనే మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ముకాడే ఉత్తమ్, పట్టన అధ్యక్షులు జహీర్ బాయ్, ఉట్నూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖాయుం, కేస్లాపూర్ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ సలీం, జితేందర్, గెడం భీమ్ పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బోథ్, ప్రభాతవార్త:

స్వయం కృషి రైతు సంఘం బోథ్ ఆధ్వర్యంలో శనివారం క్షేత్ర పర్యటన చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు పెద్ద ఎత్తున నష్టపోవడంతో సంఘం ఆధ్వర్యంలో స్వయంగా పంట పొలాలను పరిశీలించి, నష్టపోయిన రైతుల పొలాలను వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి అధికారులు నివేదికలు పంపాలని సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు. సర్వేల ఆధారంగా ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. గత మార్చ్, ఏప్రిల్ మాసాలలో భారీ వర్షానికి నష్టపోయిన రైతులకు రెండువ, మూడో విడత పరిహారం ఇప్పటికీ అందక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకొని రైతు ప్రభుత్వం అనిపించుకోవాలన్నారు. స్వయం కృషి రైతు సంఘం ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలబడి రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ యాదవ్, కట్ట భూమేష్, సంఘం సభ్యులు శేఖన్న, గణేష్, కదం ప్రశాంత్, లింగారెడ్డి, కుమ్మరి రాజు, సింగం రమణ, రావుల శంకర్, రాజారాం, సోమ శంకర్, రావుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఆటోలో వెళ్తుండగా ప్రమాదం

### ఒకరు మృతి..నలుగురికి గాయాలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ శివారులోని డి-40కెనాల్ వద్ద లారీ-ఆటో ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. వివరాల ప్రకారం ఇమ్రాన్ (28), మోసిన్, అబిద్, షారు, వాజిద్‌లు కోరుట్ల నుండి మేడిపల్లి మండలంలోని పొరుమల్ల గ్రామానికి ఆటో వెళ్తుండగా, జగిత్యాల నుండి కోరుట్ల వైపు వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇమ్రాన్ అనే వ్యక్తి మృతి చెందగా, తీవ్రగాయాల పాలైన మోసీన్, అబిద్, షారు, వాజిద్‌లను చికిత్స నిమిత్తం జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మహిళ అదృశ్యం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 21వ వార్డుకు చెందిన మహిళ దేసవేని స్వరూప ఈ నెల 26 నుండి కనిపించడం లేదని మహిళ తండ్రి పల్లికొండ నారాయణ తెలిపారు. ఈ నెల 26న ఉదయం పొరుమల్ల గ్రామానికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయిందని, ఇప్పటి వరకు ఆచూకీ తెలియకపోవడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినటుల నారాయణ పేర్కొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన లక్కర్సు రాజేశం (52) అనే వ్యక్తి శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజేశం గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఇటీవల మద్యానికి బానిస కావడంతో మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. రాజేశం శుక్రవారం ఉదయం చెరువులో దూకగా, గ్రామస్తులు కాపాడిననట్లు తెలిపారు. గతంలో కూడా రాజేశం పురుగుల మందు సేవించినట్లు తెలిపారు. మానసిక స్థితి సరిగా లేక ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## ఘనంగా ర్ట్రాష మత్స్య పారిశ్రామిక అధ్యక్షుడు పట్టల రవీందర్‌కు సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ గ్రామ పెద్దమ్మ ఆల యంలో రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల రవీందర్ శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మానకొం దూర్ గ్రామ పెద్దమ్మ ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల రవీందర్‌కు గ్రామశాఖ మత్స్య కార్మిక సహాకారి సంఘం అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని సంఘ సభ్యుడు రాష్ట్ర అధ్యక్షుడు పిట్టల రవీందర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల కవితమధు, శ్యాంసోన్, రామాంజనేయ, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బొగ్గుల కనకయ్య బొజ్జ చంద్రయ్య, నెల్లి రాకేష్, నెల్లి సమ్మయ్య, రవి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాయికల్, ప్రభాతవార్త



ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ చైర్మెన్ దావ వసంతసురేష్ అన్నారు. మండలంలోని చెర్లకొండాపూర్, ఇటిక్యాల, మూటపల్లి, కొత్తపేట్ గ్రామాలతో పాటూ ఒడ్డెర కాలనీల్లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న చెరువులు, కట్టలు, ఇండ్లు, రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్టం జరిగిన రోడ్లు, చెరువులు, కట్టల విలువలు అంచనా వేసి ప్రభుత్వాని నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. తెగిపోయిన చెరువులు, గండి పడ్డ కల్వర్టులకు తాత్కలికంగా మరమ్మత్తుల చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట గ్రంథాలయ చైర్మెన్ చంద్రశేఖర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మారంపల్లి రాణి, ఫాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్, సర్పంచ్‌లు సమండ్ల లావణ్యవేణు, రాజేశం, తిరుపతి, నర్సయ్య, చంద్రశేఖర్, నాయకులు సుఖేందర్, అనీల్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, రైతలున్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించుకోవడం మానుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఎమె ల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిని విమర్శించుకోవాలని మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జీవన్‌రెడ్డి ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తిగా భావించినప్పటికీ, వారికి ఉన్నత రాజకీయ అనుభవం, సామాజిక దృక్పథంతో బలహీనవ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పనతో పాటూ యువతకు బాసటగా నిలిచాం న్నారు. తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సైతం పార్లమెంట్ నియోజకవర్గంలో బలహీన వర్గాలకు కనీసం రెండు సీట్లు కేటాయించే విధంగా దాదాపు 40సీట్లు కేటాయించాలని ఆలోచినస్తున్న తరుణంలో బలహీన వర్గాల పక్షాన నిలబడుతున్న ఎమె ల్సీ జీవన్‌రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్మెన్ బోగ శ్రావణి కేవలం రాజకీయంగా ఎమె ల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జీవన్‌రెడ్డిని సమర్థించాల్సింది పోగా, విమర్శించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజ రఘువీర్, పోతునాక మహేష్, పోతుగంటి శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఇటీవల పట్టణంలో కురిసిన భారీ వర్షానికి నిరాశ్రయులైన, ముంపు ప్రాంతాలను కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వాగు పరిసర ప్రాంతాలైన హైదర్‌గూడ, బెండపల్లి, అర్షత్‌పుర, గంగపేట్, మహమ్మదియాపుర, అంబేద్కర్‌నగర్, ముబిన్‌పుర, సాయిరంపుర, హాజిపుర కాలనీలో ప్రజలు భారీ వర్షాలతో నానా ఇబ్బందులు పడ్డారన్నారు. వర్షాభావ పరిస్థితులున్నాయి, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన అధికారులు, ముందస్తు వరద ప్రమాద ప్రజలకు ఎందుకు సమాచారం ఇవ్వలేదన్నారు. జల దిగ భ్బందంలో సుమారు 8వార్డులుండి తీవ్ర అవస్థలు పడి మూడు రోజులు గడుస్తున్న ఎమె ల్యే, ఎంపీలు ముంపు ప్రాంతాల్లో పర్యటించకపోవడం సరికాదన్నారు. ఆయన వెంట మాజీ కౌన్సిల్ సోగ్రాబీ, నాయకులు అక్బర్, రజియొద్దీన్, నారాయణ, అబ్బు, ఆసిఫ్, రహమాన్, ఉమర్, ఫక్రోద్దీన్, రహీంపాషా, వాసిద్, ఫైసల్, ఫిరోజ్, హబిబ్, ముజ్జు, రాజు, శివ, గంగాదర్, రాజేందర్, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో ఎమ్మెల్యే పర్యటన

రాయికల్, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద గల అలగుళ్ల బ్రిడ్జీ, మత్తడి చెడిపోగా తక్షణమే మరమ్మత్తులు చేయాల ఎమె ల్యే సంజయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పలు వార్డుల్లో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అధైర్యానికి గురి కావద్దని, వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మెన్ గండ్ర రమాదేవి, మార్కెట్ కమిటి చైర్మెన్ మారంపల్లి రాణి, కౌన్సిలర్లు ఎలిగేటి లతికఅనీల్, మహేష్‌గౌడ్, అణ్వారి బేగం, సాయికుమార్, మహేందర్, నాయకులు బర్కం మల్లేష్, రామూర్తి, బాబా, చింటూ, సోహెల్, కోల శ్రీనివాస్ శ్రీను, మల్లారెడ్డి, రాజరెడ్డి, సుఖేందర్, మహేశ్వర్‌రావులున్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం, మల్యాల గ్రామానికి చెందని మామిడి కొమురయ్య అనే రైతు ఎడ్లు గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి మల్యాల శివారులో ఉన్న నక్కల వాగు భారీ వరద ఉధృక్తితికి వరదలో కొట్టుకు పోయాయి శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మామిడి కొమురయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యని అందించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పులి ఇంద్రసేనారెడ్డి, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతుగా కొప్పుల మహేష్

ఎలిగేడు, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు గత 24 రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె న్యాయమైందని తమ హక్కులను నెరవేర్చాలని, జీవో నెం, 51 ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెం 60 ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలి. గ్రేడ్‌ల వారిగా వారికి నెలసరి పారితోషకం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కరోనాలాంటి విపత్కర సమయంలో తమ ప్రాణాలు పనంగా పెట్టి విధులు నిర్వహించిన పంచాయతీ సిబ్బంది సేవలు వెల కట్టలేనివన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికార పార్టీ నాయకులు కార్మికుల సమ్మెకు మద్దతు పలికి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి కార్మికుల విధుల్లో చేరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాచాపూర్ ఉపసర్పంచ్ గండు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## అష్టలక్ష్మీ ఆలయంలో జిల్లా న్యాయమూర్తి పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో అధిక శ్రావణ మాసం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.నీలిమ కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా జడ్జికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రతే ్యక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అమ్మవారి గాజులు, చీర, ఒడి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రాజేంద్రప్రసాద్, ఎస్సై రాజ్‌నాయక్, అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, తిరుకోవెల ప్రసాద్, చిలుక గంగాధర్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

కోరుట్ల, ప్రభాతవార్త



మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం పండుగ నిలుస్తుందని, కుల, మతాలకతీకంగా మొహర్రం వేడుకలను పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజుల పాటూ ఘనంగా వేడుకలను నిర్వహించుకొని చివరి రోజు స్థానిక శ్రీవేంకటేశ్వర ఆలయం నుండి గాంధీరోడ్ మీదుగా పీరీలను డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకురాగా, చిన్నాపెద్దా తేడా లేకుండా ప్యాలాలు చల్లి, కుడకలు పేర్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పులి వేశాధారణ వేసిన యువకులు పీరీల వద్ద నృత్యాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మద్దుల చెరువు ప్రాంతంలో పీరీలను నిమజ్జనం చేశారు.

## చనిపోయిన మహిళ కుటుంబానికి పరిహారం అందించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారంతో పాటూ గోడ కూలి చనిపోయిన మహిళ కుటుంబానికి రూ. 15లక్షల పరిహారం అందించాలని కోరుట్ల బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వరద నీటితో కొట్టుకుపోయిన రోడ్లను, మురికి కాల్వలను యుద్ధ ప్రతిపాదికన వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుట్ల మున్సిపల్ చైర్మెన్‌ను పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. వర్షాలు పడుతున్నప్పుడు ప్రజలు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి నిరసనలు చేస్తామని హెచ్చరించారు.

## స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలో చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్. వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌజ్ వైరింగ్, మహిళా కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ వంగ గీతారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువత కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ అనంతరం ఉద్యోగ సహాయతను వినియోగించుకొని పనిలో నైపుణ్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఆర్గనైజర్లు నాగిరెడ్డి రఘుపతి, శ్యామల, వర్ధిని, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**ధర్మపురి, ప్రభాతవార్త :**

భారీ వర్షాల కారణంలో గోదావరి నది తీరాన ఉన్న పొలాలు నీటి ప్రవాహానికి కొట్టుకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ధర్మపురి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులుతో కలిసి శనివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలతో కేవలం ధర్మపురి మండలంలోనే 1049 ఎకరాల పంట నష్టం జరిగిందని వారిలో ఎంతమందికి నష్టపరిహారం చెల్లించాలని ప్రశ్నించారు. ప్రస్తుత వర్షాల కారణంతో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ హాయంలో నష్టపోయిన రైతులకు నష్టపరి హారంతో పాటు సబ్సిడీ కూడా చెల్లించడం జరిగిందని అన్నారు. రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాల్సిన మంత్రి



ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ ప్రసాద్, సుధాకర్, రాందేవి మొగిలి, వేములు రాజేష్, శ్రీని వాస్, సత్తన్న, లక్ష్మణ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవీంధర్

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన ఎండి దస్తగిరి భార్య రాజబికి బ్లడ్ అవసరం కాగా గొల్లపల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చెవుల రవీంధర్ జగిత్యాలలోని నిలవేణి బ్లడ్ బ్యాంక్‌లో బ్లడ్ అందించి, తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బ్లడ్ డొనేట్ చేసిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవీంధర్ మాట్లాడుతూ యువత బ్లడ్ ఇవ్వడానికి భయపడకుండా ముందుకు రావాలని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరినీ కాపాడాలని యువతకు పిలుపునిచ్చారు. కాగా పలువురు నాయకులు రవీంధర్‌ను అభినందించారు. రవీంధర్ రక్తదానం చేసినందుకు ఎండి దస్తగిరి కుటుంబ సభ్యులు రవీంధర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## రాఘవపట్నంలో ఘనంగా మొహర్రం వేడుకలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామం లో మొహర్రం పండుగ సందర్భంగా పీర్లను ఘనంగా పెద్దపులుల విన్యాసాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. మొహర్రం వేడుకలు ముగుస్తున్న నేపథ్యంలో శనివారం పీర్ల వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని కానుకలు సమర్పించుకుంటున్నారు. పీర్ల వద్దకు భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దాంతో నిర్వాహకులు భక్తులకు విభూది అందిస్తున్నారు. మోహర్రం వేడుకల్లో స్థానిక ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చిన్నారులు, యువకులు అధిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోల్కొండ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణంలోని 29వ వార్డులో గోల్కొండ రెస్టారెంట్‌ను శనివారం ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజ్జు బాయ్, నాయకులు బాలే శంకర్, ఆనంద్‌రావు, రెస్టారెంట్ నిర్వాహకులు మసియొద్దిన్, అఫ్సర్, కలిద్‌ఖాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మొహర్రం వేడుకలల ముగింపు కార్యక్రమం

**రెబ్బన, ప్రభాతవార్త**

పుంజుమేరగూడ(రెబ్బన)లో మొహర్రం ఉత్సవాలకు శ్రీశ్రీ భూవమా తల్లి దేవస్థానం వేదికగా గత సంవత్సరాలం సంతానం కోసం ఓడి పట్టి, పిల్లలు కలిటినటువంటి వారు వారి పిల్లల పుట్టువెంట్రుకలు, మొక్కులు సమర్పించుకున్నారు. వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి జరిగింది. జూలై 28న పెద్ద సరిగెత్తు నిర్వహించారు. 10వ రోజు మొహర్రం సందర్భంగా పీరీలను కత్తిదెబ్బ వేయగా అది చూచి గ్రామ ప్రజలు భక్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. అయితే ఈ సంవత్సరం మొహర్రం ఉత్సవాలు ఘనంగా ముగిస్తాయని అలాగే కందూరి ఆగస్టు 1వ తేదీన నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగస్వాములైన నికోడే శ్రీకర్ స్థాపకుడు, వినోద్ జైస్వాల్ ప్రెసిడెంట్, నికోడే శ్రీకాంత్, నిమ్మాజి, భగవాన్, రాకేష్, వెంకటేష్, బొడ్డు రాజు, సిద్దార్థా, సాయి కమిటీ సభ్యులుగా ఉన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మున్సి పాలిటీ లోని అంగడి బజార్, గంపలపల్లి, ఇటిక్యాల, మండలంలోని అన్ని గ్రామాల్లో పీరీల పండుగ మతాలకు అతీతంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు, మహమ్మదీయుల ప్రధాన పర్వదినాలలో మొహర్రం ముఖ్యమైనది, హసన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే పీర్ల పండుగ మొహర్రం. మొహర్రం పండుగనే "పీర్ల పండుగ" అని కూడా అంటారు. పీర్ అంటే మహాత్ములు, ధర్మనిర్ధేశకులు అని అర్థం. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన రూపాలను తయారు చేసి వాటిని అలంకరించి, ఊరేగించి, పూజించే వాటిని పీర్లు అని పిలుస్తారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

***మఠంపల్లి జూలై 29 ప్రభాతవార్త***

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కా ర్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మీడియాను పాఠశాలల్లోకి అనుమతించకపోవడం సిగ్గుచేటు

**-తోట్ల మల్లేష్ యాదవ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు**

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

ప్రభు త్వానికి, ప్రజ లకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను ప్రభు త్వానికి తీసుకెళ్లి మీడి యాను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశలల్లోకి అను మతించ కూడదని సర్క్యులర్ జారీ చేయడం సిగ్గుచేటు అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు ఒక ప్రకటనలో అన్నారు. మీడియాను అనుమతించకపోవడానికి పాఠశాలలో అంతలా ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ఇదివరకే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టరీతిగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అరకొర సౌకర్యాలతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తు న్నాయని అన్నారు. ఇప్పుడు మీడియాను పాఠశాలల్లోకి అనుమ తించకపోతే వాళ్ల ఆగడాలు మితిమీరిపోయే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోకి మీడియాను అనుమతించకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రామలు చేపడతామని హెచ్చరించారు.

## ఎంపి బాపురావుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**మిర్యాలగూడ రూరల్, జూలై 29 ప్రభాతవార్త**



అదిలాబాద్ ఎంపి సోయం బాపురావు కులాల మధ్య చిచ్చులేపేందుకు లంబాడిలు ఎస్‌టి జాబితా నుండి తొలగించాలని కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షాకు వినతిపత్రాన్ని ఇవ్వడంతో పాటు పత్రిక ప్రకటన ఇచ్చి లంబాడి, అదివాసుల మధ్య రెచ్చగొట్టి మరో మణిపూర్ మార్చేందుకు కుట్ర పన్ని అతనిపై కేసు నమోదు చేయాలని బంజారా సంఘాల అధ్వర్యంలో శనివారం ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ రాఘవేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కులాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి బాపురావు లబ్ధిపొందడం అలవాటుగా మారిందన్నారు. తక్షణం అయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బంజారా సంఘాల నాయకులు మాన్యానాయక్, సైదానాయక్, దశరథనాయక్, లాలూనాయక్, మురళిలున్నారు.

## సంక్షేమ పథకాలపై కళాకారుల ప్రదర్శన

***జాజిరెడ్డిగూడెం 29 ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని పూర్వ తండాలో ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. .

మెట్‌పల్లి వార్త

# నిరవధికంగా కొనసాగుతున్న గ్రామ పంచాయితీ కార్మికుల దీక్ష

**- వ్యవసాయ మార్కెట్ నుండి ఎమ్మెల్యే కార్యాలయం వరకు ర్యాలీ**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గంలో గత 24రోజులుగా జరుగుతున్న గ్రామ కార్మికుల దీక్షలో భాగంగా శనివారం మెట్‌పల్లి పట్టణంలోని మార్కెట్ యార్డులో(బీట్) నుండి ఎమ్మెల్యే కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయితీల కార్మికులు,కారోబార్లు, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రిషన్లు, వాటర్ మెన్లు, డ్రైవర్లు తదితర సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం శనివారం అందజేశారు. అనంతరం జెఎసి నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూపాయలు రూ.15600, బిల్ కలెక్టర్లు, కారోబర్లకు రూ.19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22750 చొప్పున చెల్లించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంటుకు కేటాయించాలన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు.ప్రతినెల రెగ్యులర్‌గా జీతాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51ను సవరించాలన్నారు. మరి ముఖ్యంగా మల్టీవర్కర్స్ వర క్స్ విధానాన్ని రద్దు చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్మికులకు రూ.5లక్షలు ఇన్సూరెన్స్ అమలు చేయాలని ప్రమాద భీమాగా రూ.10లక్షలు దహన సంస్కారాలకు, 30వేల రూపాయల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంవత్సరానికి మూడు జతల యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలన్నారు. వాటికి నగదు రూపంలో అలవెన్సులు చెల్లించాలన్నారు. 8గం.లపని దినాన్ని అమలు చేయాలని, పండ సెలవులు, జాతీయ, అంతర్జాతీయ సెలవు దినాలను వర్తింపజేయాలన్నారు. రాజకీయ నాయకులు గ్రామ కార్మికులకు, వేధింపులకు, అక్రమ తొలగింపులకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయుటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యదర్శి రాంబాబు, బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మెట్‌పల్లి గ్రామ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు వాసాల రాములు, గణపతి, కోరుట్ల మండలాధ్యక్షుడు వనతడుపుల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు భీమనాతి రవి, అచ్చ ప్రమోద్, అంజయ్య, లక్ష్మీనారాయణ, పవన్, ఆశోక్, నరేష్, ఇబ్రహీంపట్నం మండలం, మల్లాపూర్ మండలం, కారోబార్లు, ఎలక్ట్రిషయన్లు, స్వీపర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా మధు




**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి నూతన ఆర్డీఒగా మధు నియమకమాయ్యరు. కాగా ఉమ్మడి జిల్లాకు చెందిన 11 మంది తహసీల్దార్లను డిప్యూటి కలెక్టర్లగా పదోన్నతి పొందగా గొల్లపల్లి తహసీల్దార్ మధును మెట్‌పల్లి ఆర్డీఒగా నియమిస్తూ ప్రభుత్వం నియమక ఉత్తర్వులను జారీ చేసింది. కాగా గతంలో మెట్‌పల్లి ఆర్డీఒగా విధులు నిర్వర్తించిన వినోద్‌కుమార్ బదిలీపై ఆర్మూర్‌కు వెళ్ళారు.

## ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**- రవాణా సౌకర్యం నిలిచిన పట్టించుకోని మంత్రి కెటిఆర్**

**- సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** అభివృద్ధి పేరిట అప్పటి పూర్తి జీవోలు విడుదల చేసి నియోజకవర్గ ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని, వరదలు వచ్చి నాల్గు రోజులుగా రవాణా సౌకర్యం నిలిచిన మంత్రి కెటిఆర్ పట్టించుకున్న పాపానపోలేదని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షతన శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ ప్రపంచంలోనే తలతన్నె విధంగా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, తనకంటే గొప్పవారు లేరని, అభివృద్ధిని చూపి వివిధ దేశాల నుండి తనకు ఆహ్వానాలు వస్తున్నాయని గొప్పలు చెప్పుకునే మంత్రి కెటిఆర్ నియోజకవర్గంలో చేసింది శూన్యమని ఎద్దేవచేశారు. ఎగువ మానేరు ఉప్పొంగిన ప్రతి ఏటా సిద్దిపేట-కామారెడ్డికి ప్రధాన రహదారిలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక ప్రాంత ప్రజలు ప్రాణాలు బిగపట్టుకుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. సెస్ ఎన్నికలకు ముందు లింగన్నపేట వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికై డిసెంబర్‌లో 17 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు జీవో జారిచేసిన టెండర్లు పూర్తయి నేటివరకు కార్యరూపం దాల్చిన దాఖలాలులేవని ధ్వజమెత్తారు. పదిహేను ఏళ్లుగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా, పది సంవత్సరాలు మంత్రిగా కెటిఆర్ నియోజకవర్గానికి చేసింది ఏమిలేదన్నారు. మాటలు కోటలు దాటి చేతులు తంగళ్ళ దాటవన్నట్లుగా మంత్రి వ్యవహారశైలుందని విమర్శించారు. 11వ ప్యాకేజీ కింద కొండపోచమ్మ పనులు పూర్తయి నీళ్ల తీసుకెళ్తే, 9వ ప్యాకేజీ కింద ఎగువ మానేరు ప్రాజెక్టుకు నీళ్ల తీసుకరాని అసమర్థ మంత్రని ఆరోపించారు. సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లో లేనటువంటి గంభీరావుపేట మండల కేంద్రంలో మొదట సబ్‌ట్రేజరీ కార్యాలయం ఉండి అభివృద్ధి పథంలో ఉన్న ఈ ప్రాంతం రానురాను వెనుకబడిపోయిందని, రాష్ట్రం ఏర్పాటు అనంతరం మారుమూలన ఉన్న మండలానికి తిరిగి పూర్వవైభవమును తెస్తానని గతంలో కెసిఆర్ చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం మాట్లాడిన మాటలన్ని మర్చిపోయారని, తండ్రి మాటలను నిజము చేస్తారని ప్రాంత ప్రజలు కెటిఆర్‌కు పట్టంకడితే నియోజకవర్గానికి ఒరుగుపెట్టింది ఏమిలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రానికి కేజీ టు పీజీ ఏర్పాటు చేస్తామని చెప్పి, కేవలం గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పీజీ ఏర్పాటు చేయగానే సరిపోయిందాని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే ప్రభుత్వానికి జీవోలు గుర్తుకు వస్తాయని పైసలు ఇచ్చింది లేదు, పనులు జరిగేది లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్నది ప్రజలు గ్రహిస్తున్నారని, రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీ పర్శరాములు, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, నాయకులు ఒరుగంటి నర్సింహులు, రామచంద్రారెడ్డి, లచ్చయ్య, ప్రభాకర్, ఏడుల్, పంతం సురేష్, జంగం రాజులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# సాతారంలో తెగిపోయిన రోడ్డును పరిశీలించిన జువ్వాడి సోదరులు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామం నుండి సాతారాం గ్రామం వెళ్ళే రోడ్డు ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న కల్వర్టుని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు శనివారం పరిశీలించారు. ఈ మేరకు జువ్వాడి సోదరులు మాట్లాడుతూ ఆకాల వర్షాల వలన గుండంపల్లి గ్రామం నుండి సాతారం గ్రామం వరకు వెళ్ళే దారిలో ఉన్న కల్వర్టుపూర్తిగా దెబ్బతిందని ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరారు.అలాగే పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కింద కనీసం ఎకరాకు రూ.30వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గుండంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నాసం తిరుపతి నానమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారిని పరామర్శించి పార్థీవదేహానికి జువ్వాడి సోదరులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండంపల్లి ఎంపటిసి మంజుల లక్ష్మారెడ్డి, మల్లాపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు అంతడపుల నర్సయ్య, చెవుళ్ళ రమేష్, సురేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయమైన పంచాయితీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారించాలి

**- బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి**




**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** న్యాయమైన గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారించాలని వారికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెలో భాగంగా శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుండి ఎంపిడిఒ కారా ్యలయం వరకు గ్రామ పంచాయితీ సిబ్బంది చేపట్టిన ర్యాలీలో అల్లూరి మహేంధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈమేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పంచాయితీ కార్మికులు గత 50 రోజుల నుండి వారి హక్కుల సాధన కొరకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం చాలా దారుణమని ఆరోపించారు. పంచాయితీ కార్మికులు చాలా విపత్కర పరిస్థితుల్లో కూడా ఏవిధంగా సేవ చేశారో అందరం చూశామని అలాంటి గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోవడం చాలా దారుణమని ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కారించాలన్నారు. లేని యెడల రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు.

# మిషన్‌భగీరథ ట్యాంక్ పనులను పరిశీలించిన కమీషనర్

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పట్టణంలోని పలు వార్డులలో మంచినీటి సరఫరా నిలిచిపోగా మంచి నీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద జరుగుతున్న పనులను మున్సిపల్ కమీషనర్ శనివారం పరిశీలించారు. ఈమేరకు కమీషనర్ మాట్లాడుతూ మెట్‌పల్లి మండల కార్యాలయంలో మిషన్ భగీరథ 1500 కెఎల్ ట్యాంక్ పనులను పూర్తి చేసి ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రజలు మిషన్ భగీరథ నల్లాల ద్వారా ఇంటికి సరఫరా అయ్యే మంచినీటిని రోడ్లపై వదలకుండా నల్లాలు బిగించుకోవాలని లేని యెడల నల్లాలు తొలగించబడునని తెలిపారు. భారీ వర్షం కారణంగా కొత్తనీరు వచ్చుచున్నందున క్లోరినేషన్ చూసుకోవాలని ఆదేశించారు. వాటర్ సప్లయి సిబ్బంది చేసే పనులలో నిర్లక్ష్యం చేసినచో కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, ఇంచార్జి ఫిట్టర్ నర్సయ్య, మిషన్ భగీరథ సిబ్బంది నాగరాజు, నిజాంలు పాల్గొన్నారు.




# ఘనంగా మొహర్రం వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకయిన మొహర్రం పర్వదిన వేడుకలు శనివారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మొహర్రం వేడుకలను పురస్కరించుకుని పీరీలను ప్రధాన రహదారి గుండా ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకల్లో పాల్గొని పీరీలకు ఊదు, కుడుక పేర్లు, దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు పాల్గొని పీరీలకు దట్టీలు సమర్పించారు. పెద్ద ఎత్తున ప్రజలు మొహర్రం వేడుకల్లోపాల్గొన్నారు. ఊరేగింపు అనంతరం పీరీలను స్థానిక నమాజ్ చెరువులో నిమజ్జనం చేశారు. మండలంలోని నాగంపేట, దమ్మన్నపేట గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రజలు వేడుకల్లో పాల్గొన్నారు.



# అభివృద్ధి చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకుల విమర్శలు

**మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గత రెండు రోజుల క్రితం సిరిసిల్ల పట్టణంలో ఏర్పడిన వరదల పట్ల అసత్య విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఖడించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించాన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలను కొన్ని సార్లు మనం నివారించే కార్యక్రమాలను చేయగలం కాని తీవ్ర స్థాయిలో ఎవ్వరు ఏమి చేయలేని పరిస్థితులు ఏర్పడతాయని తెలిసిన విషయం అన్నారు. సిరిసిల్ల బోనాల చంద్రంపేట చెరువులను అనుసందానం చేస్తు 11 గొలుసు కట్టు చెరువులు ఉన్నాయని అన్నారు. అందువల్ల చెరువుల పరిసర ప్రాంతాలలో ఎక్కడ వర్షం కురిసిన చెరువుల్లో అధికమైన వరద నీరు గొలుసుకట్టు కాలువల విధానం ద్వారా సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువుకు చేరుకుంటాయని అన్నారు. బొనాల చెరువు తెగిపోవడంతో సిరిసిల్ల ప్రాంతంలో అధిక వరదలు రావడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడడం అన్నారు. సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు వరద నీటి నివారణ చర్యలు చేపట్టాడం జరిగిందని అందరికి పునరవస కేంద్రాలకు తరలిస్తు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈ లాంటి సమస్యలు పునరవృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు దార్నం లక్ష్మినారయణ, జాగిరి శైలు, అడ్డగట్ల మాదవి, గడ్డం లత, లింగంపల్లి సత్యనారయణ పాల్గొన్నారు.




## సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ హయాజ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ నియమించినట్లు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారి చేసింది. కోరుట్ల మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న మహమ్మద్ గ్రేడ్ 1 కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా పోసింగ్‌ను పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ పనిచేసిన సమ్మయ్యను ప్రభుత్వం విటిడిఏ కార్యదర్శిగా నియమక ఉత్తర్వులు జారి చేశారు.

## మతసామరస్యానికి గుర్తింపుగా పీర్ల పండుగ జరుపుకోవాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :



హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ మొహరం పండుగ అని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్ రావు అన్నారు. శనివారం మొహరం పండుగ సందర్భంగా సుల్తాన్‌పూర్ గ్రామాల్లో పిరిల పండుగ ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగనిరతికి సహనానికి గుర్తింపుకి హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ అన్నారు. సందర్భంగా ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన నల్ల

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన రాణవేణి రేణుక పూరి గుడిసెలో ఇటీవల కురిసిన భారీ కురిసిన వర్షాలకు నీళ్లు చేరి బియ్యం నిత్యవసర సరుకులు తడిసి ఇబ్బందులు పడుతు న్నారని అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్‌రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల ఆర్థిక సహాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన మెచ కుమరమ్మకు 2000 ఆర్థిక సాయం అందించాడు. ఈ కార్యక్రమంలో గొల్లె భూమేష్, జూలపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ పాతకుల అనిల్‌లు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

**- అభినందించిన ట్రాఫిక్ సిఐ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని బస్టాండ్ అడ్డాకు చెందిన ఆటో డ్రైవర్ బండి రాజు తన ఆటోలో ప్రయాణికుడు మరిచిపోయిన రూ. 20వేల ముబైల్ ఫోన్‌ను తిరిగి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. ప్రయాణికుడు తన ఆటోలో మరిచిపోయిన ముబైల్ ఫోన్‌ను గుర్తించి ఆటో డ్రైవర్ బండి రాజు ట్రాఫిక్ పోలీస్‌కు వచ్చి ఎఎస్ఐకు తెలియజేయగా, ఇన్‌స్పెక్టర్ ఆదేశాలతో ఎఎస్ఐ ముబైల్ ఎవరిదో ఆచూకి తెలుసుకోగా కరీంనగర్‌కు చెందిన పూసాల రవిదిగా గుర్తించారు. రవి కరీంనగర్ నుంచి గోదావరిఖని బస్టాండ్‌లో దిగి ఆటోలో 5వ ఇంక్లయిన్‌లోని వారి బంధువుల ఇంటికి వెళ్లే క్రమంలో సెల్‌ఫోన్ ఆటోలో మరిచిపోయాడు. దీంతో రవిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎఎస్ఐ మల్లేశం ఆటో డ్రైవర్ చేతుల మీదుగా ముబైల్‌ను తిరిగి అప్పగించాడు. నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్‌ను ఈ సందర్భంగా సన్మానించి, అభినందించారు.

## ఎస్ఐ శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి ఎస్ఐ ఎన్ శ్రీధర్ ను సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, బిజెపి మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, బిజెపి సీనియర్ నాయకులు తాళ్ళపల్లి వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా శనివారం కలిసి శాలువాతో సన్మానించారు.

## 24వ రోజుకు చేరిన జీపి కార్మికుల సమ్మె

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల ప్రజాపరిషత్ కార్యా లయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టి నేటికి 24వ రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ... మా సమస్యల పైన ప్రభుత్వానికి పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్మికుల సమ్మె న్యాయమైందని, తమ హక్కులను నేరవేర్చాలని, జీవో నెం 51ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 19500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేము గ్రామంలో డ్రైనేజీలలో దుర్గంద వాసనలో పనిచేస్తున్న మాకు సరైన వేతనం లేదని, మేము ఆసుపత్రులలో వైద్యం కోసం పోయిన మాకు వైద్యఖర్చులు ఇచ్చేవారు ఎవరు లేరని, ఆ ఖర్చులు మేమే భరించుకోవాల్సి వస్తుందని, మేము చేస్తున్న సమ్మె మా న్యాయమైన కోరికలు వెంటనే ప్రభుత్వం పరిష్కారం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

బోథ్, ప్రభాతవార్త:

మండలంలోని పట్నాపూర్ గ్రామ పంచాయతీలోనిన అంతర్గత మురికి కాల్వల నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధుల నుంచి 2లక్షల నిధులు మంజూరు చేసి ప్రొసిడింగ్ కాపీని గ్రామస్తులకు జిల్లా కో ఆప్షన్ మెంబర్ తాహేర్ బిన్ సాలం అందించారు. వీరితో పట్నాపూర్ గ్రామస్తులు తదతరులు ఉన్నారు.

## తెలుగు సాహితీ జ్ఞానపీఠం శిఖరం సినారె

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలగు సాహితీ జ్ఞానపీఠ శిఖరం సి నారయణ రెడ్డి అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయంలో సినారే 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల మారుముల హనుమాజిపేట గ్రామంలో జన్మించిన సినారే తెలుగు సాహిత్యంలో అనేక ప్రకియాల్లో రచనలు చేయడమే కాకండా అధునికాంధ్రా కవిత్వం ,సంప్రదాయలు, ప్రయాగాలు అను అంశంపై పరిశోధన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. తెలుగు సాహితీ జ్ఞానపీఠ శిఖరమని అన్నారు. నేటి యువ కవులు సినారె స్పూర్తిగా తీసుకోవలని సినారె కాంస్యా విగ్రహం పెట్టాడానికి మంత్రి కేటిఆర్ 10లక్షలు కేటాయించడం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జుకంటి జగన్నాథం, జనపాల శంకరయ్య, ఎలగొండ రవి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసరవేణి పరుశరాం, చిటికెన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే చట్టం అందరి లక్ష్యం

**అంతర్జాతీయ విశ్లేషకులు మామిడి గిరిధర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఒకే దేశం ఒకే చట్టం అందరి లక్ష్యం ఉమ్మడి పౌర స్మృతి కావలని అంతర్జాతీయ విశ్లేషకులు మామిడి గిరిధర్ అన్నారు. శనివారం పట్టణంలోని పంక్షన్ హాల్‌లో సామాజిక సమరసతా వేదిక ,ప్రజ్ఞాభారతి, తపస్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్లేకులు మాట్లాడుతూ మతాలు, సంస్కృతులు సమ్మేళనంగా ఉంటున్న దేశంలో అయా మతాలకు అనుగుణంగా ఉన్న పలు విధానలపై ఏకరూపత సాధించే దిశగా ప్రభుత్వం ప్రయత్నిసోందన్నారు. వివాహం విడాకులు దత్తత వారసత్వం విషయంలో ఒక్కో మతస్థులు ఒక్కో విధానాన్ని అవలంభిస్తున్నారని అన్నారు. అన్ని మతాలకు అతీతంగా మహిళల హక్కులను పరిరక్షిస్తు చట్టపరమైన రక్షణ కల్పించే దిశగా రుపొందిస్తున్న చట్టమే ఉమ్మడి పౌర స్మృతి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోర శ్రీనివాస్, భూమేష్, మారుతి, భాస్కర్, రమేష్, చారి కోడం రవి, రవీందర్‌నాయక్ తదితరులు, లగిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మూలవాగులో గంగమ్మ తల్లికి పూజలు చేసిన మున్సిపల్ పాలకవర్గం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పాలకవర్గం సభ్యులతో కలిసి మూలవాగులో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని మా మున్సిపల్ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి వర్షాకాలంలో మూలవాగు నిండుకుండలా ప్రవహిస్తుందని గంగమ్మ తల్లి అనుగ్రహంతోనే భారీ వర్షాలు తగ్గి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలందరినీ ఆ గంగమ్మతల్లి కాపాడుకుందని వాగులో నీటి ప్రవాహం ఇలాగే ఎప్పుడూ ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల ఇంట ఎప్పుడూ పండుగ వాతావరణం ఉండాలని ఆ గంగమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని గంగమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు కృషితో రైతులకు ప్రజలకు సాగునీరు తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మన వేములవాడ మూలవాగులో కూడా ఎప్పుడు నీరు ఉండే విధంగా 3 చెక్‌డ్యామ్‌లను నిర్మించడం జరిగిందని ఈ చెక్ డ్యాముల నిర్మాణాల వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగి రైతులకు ప్రజలకు సాగునీరు తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ సహకారం ఎమ్మెల్యే రమేష్‌బాబు కృషితో మల్కపేట రిజర్వాయర్, నిమ్మపెల్లి రిజర్వాయర్ పూర్తయిన తర్వాత వాగులలో కేవలం వర్షాకాలంలోనే కాకుండా సంవత్సరం అంతా నిత్య జలాశయాలుగా ఉండటానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఏమైనా ఆపద ఉంటే కౌన్సిలర్ దృష్టికి అధికారుల దృష్టికి గానీ మా దృష్టికి గానీ తీసుకువస్తే సమస్యను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామని మొన్న కురిసిన భారీ వర్షాలకు శిథిలావస్థలో ఇంటిలో నివసిస్తున్న వారిని అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని శిథిలావస్థలో ఉన్న ఇంటిలో ఎవరూ నివసించరాదని ఇంకా ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా అన్ని వార్డులలో వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి ముందు జాగ్రత్తగా సానిటేషన్ పరంగా మా మున్సిపల్ సిబ్బందిచే బ్లీచింగ్ చల్లించి ఫాగింగ్ చేయిస్తామని వార్డులలో చెత్తా చెదారాన్ని తొలగించడం జరిగిందని ఇంకా చెత్త చెదారం ఉంటే వాటిని కూడా తొలగించి డంపు యాడ్‌కు తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, పట్టణ అధ్యక్షులు, నాయకులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీళ్ల కోసం ధోని నిర్మాణానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు రైతుల వినతి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ శివారులోని కండ్లపల్లి చెరువు ఆయకట్టు పరిధిలో గత రైతుల పొలాలకు సాగునీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న ధోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసం అయిపోయింది. దీంతో శనివారం ఉదయం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను కండ్లపల్లి చెరువు ఆయకట్టు రైతులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాల్వ పై నుండి వేసిన ధోని అత్యధిక వర్షాలు కురిసి పెద్ద ఎత్తున వరదరావడంతో ధోని పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, దీని ద్వారా సుమారు 400 ఎకరాల వరకు వరి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కావున వెంటనే కాల్వపై ధోని నిర్మాణాన్ని చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఇందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ సంబంధిత ఇరిగేషన్ అధికారులను పంపించి, ఎస్టిమేట్ చేపించి, నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా లక్షలాది రూపాయలు కేటాయించి చెరువు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇటీవలే చెరువు కట్ట ప్రమాదకరంగా మారడంతో సుమారు 40 లక్షల రూపాయలను కేటాయించి చెరువు కట్టకు మరమ్మత్తులు చేయించడం జరిగిందని అన్నారు. అలాగే చెరువు కట్ట కింద భాగంలో రోడ్డు నిర్మాణంతో పాటు బ్రిడ్జి నిర్మాణం కూడా చేపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోట మల్లికార్జున్, సమిండ్ల శ్రీనివాస్, దావ సురేష్, రైతులు, భూసి రాములు, ముద్దం గంగారెడ్డి, కూసరి మల్లయ్య, నల్వాల లక్ష్మణ్, నల్వాల వెంకటి, గంగాధర్, రామిడి రాజన్న, ముద్దం ఉషాలు, కొత్తపెల్లి గంగాధర్, నూకపెల్లి రాజన్న, రామిడి గంగారెడ్డి, బూసి నర్సయ్య, ఏనుగుల గంగాధర్, భారతపు భీమయ్య, పూదూరి మల్లయ్య, ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో సమస్యల పరిష్కారానికి గులాబీ సైనికులు పని చేయాలి

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ పరిధిలోని ప్రతి బూత్ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా గులాబీ సైనికులు కృషి చేయాలని పెద్దపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక తిలక్ నగర్ విశ్వం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఫైవింక్లయిన్ పట్టణ బిఆర్ఎస్ బూత్ లెవల్ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. 60 ఏళ్ల కాలంలో తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్‌చేసింది ఏమీ లేదని, తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ సమయంలో మూర్మూర్ ఎల్లంపల్లి గ్రామాల ప్రజలను నడిరోడ్డు పడేసిందని, ఒక్క చుక్క నీరు కూడా రైతులకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి, తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దారని అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రజాప్రతినిధిగా తన సాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. ప్రతీ కార్యకర్త క్షేత్ర స్థాయి నుంచి పని చేయాలని, బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిబద్ధత, క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీకి అనుగుణంగా ముందుకు సాగి, రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, తోడేటి శంకర్ గౌడ్, జెవి రాజు, రాకం వేణు, కలువల సంజీవ్, తాళ్ల రాజయ్య, వడ్డెపల్లి శంకర్, దాసరి ఎల్లయ్య, కుదుదుల శ్రీనివాస్, అనుముల కళావతి, స్వరూప, లక్ష్మి తదితరులున్నారు.

# ప్రతి ఏటా ఇదే తంతు.. పట్టించుకోని నాయకులు

## - జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి - ధ్వంసమైన మల్లుపల్లి రోడ్డు పరిశీలన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** భారి వర్షాలకు నీటి ప్రవాహం వచ్చిన ప్రతి ఏటా ఇదే తంతయిన నాయకులు మాత్రం పట్టించుకోవడంలేదని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ఆరోపించారు. గంభీరావుపేట మండలం మల్లుపల్లి లోతువాగుతో ధ్వంసమైన రోడ్డును శనివారం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోతువాగు నీటి ఉధృతికి రోడ్డు తెగిపోయి గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో పాటు, వరినాటు వేసిన పంటపొలాలకు తీవ్ర నష్టంవాటిల్లినట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం కురిసిన భారి వర్షాలకు రహదారి తెగి, పంట పోలాలకు నష్టం జరుగడం ఆనవాయిగా కొనసాగుతున్న ప్రాంత నాయకులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల అవస్థలు నాయకులను పట్టడంలేదని విమర్శించారు. అభివృద్ధి జరిగిందని సంకలు గుద్దుకుని చెప్పుకునే మంత్రి గారికి దీనిపైన చిత్తశుద్ధి ఏమైందని ప్రశ్నించారు. తక్షణం శాశ్వత మరమత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రాంత ప్రజలు తరిమికొడుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షులు గంట అశోక్, నాయకులు కొమ్మనపల్లి దేవయ్య, రాజుయాదవ్, మహేష్, రమేష్, మురళిగౌడ్, విగ్నేష్‌గౌడ్, మల్లుపల్లి కార్యకర్తలు మహేష్, రమేష్, రైతులు రాములు, భూదయ్య, నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వర్షానికి కొట్టుకుపోయిన రహదారి

## - ఆదమరిస్తే ప్రమాదమే



**చందుర్తి, ప్రభాతవార్త:** గత నాలుగు రోజుల క్రితం ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు చందుర్తి మండలంలో సనుగుల గ్రామంలో జలపతి తండా - దేవుని తండా గ్రామాలకు వెళ్లే రహదారి పెద్ద ఆలయం వద్ద కోతకు గురైంది. ఆద మరిచి ప్రయాణం చేస్తే ప్రమాదానికి గురి కావాల్సిందే... గత సంవత్సరం క్రితం కూడా కురిసిన వర్షాలకు రహదారి కొట్టుకుపోవడంతో గ్రామస్తులు శ్రమదానం, అధికారుల కృషితో రహదారికి మరమ్మత్తులు చేపట్టారు. మళ్లీ ఈ సంవత్సరం కూడా భారీ వర్షాలకు రహదారి కోతకు గురి కావడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడింది. వర్షానికి దెబ్బతిన్న రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా, మరమ్మత్తులు చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వాధ్యులు ప్రబలే అవకాశం ఉన్నందున

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

## - రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలి
## - ప్రభుత్వ అసుపత్రులలో అధునాతన వైద్య సేవలు
## - జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఆసుపత్రి వైద్యులకు జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అదేశించారు. శనివారవం జిల్లా ఆసుపత్రిలో జిల్ల ఆసుపత్రి అభివృద్ధి కవిటి చైర్మన్, చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇటివల ఆకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. కేసిఆర్ కిట్, న్యూటికిట్‌లను చైర్‌పర్సన్ అందించారు. ఈ సమవేశంలో అసుపత్రి సూపరిండెంట్ మురళిధర్, వైద్యులు పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకుని పంచాయతీ కార్మీకుల నిరసన

## - 24వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

**గంభీరావునేట, ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పంచాయతీ కార్మీకులు శనివారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా పంచాయతీ కార్మీకులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా కార్మీకులు నిరసన నిర్వహించారు. 24 రోజులుగా సమస్యల పరిష్కారానికై సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వ నుండి ఏలాంటి స్పందన లేకపోవడం కార్మీకులు ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం కార్మీకుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్మీకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ఎందుకు అంత భయం

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియా, విద్యార్థి సంఘాలను రానివ్వవద్దు అంటూ విద్యాశాఖ, ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు, ఆదేశాలు ఇవ్వడం చేస్తూ ప్రభుత్వానికి విద్యార్థి సంఘాలను, మీడియాను చూస్తే ఎంత భయం వేస్తుందో అర్థం అవుతుందని, తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర వాళ్ళు ఈ విధంగా వ్యవహరిస్తే నేడు నీ బ్రతుకు ఎలా ఉండేదో కేసీఆర్ ఆలోచించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలు మీడియాని వెళ్లకుండా అడ్డుకునే హక్కు ప్రభుత్వానికి లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియా, విద్యార్థి సంఘాల ప్రతినిధులను రానివ్వద్దు అని విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ, తెలంగాణ చౌక్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసిన, ఎన్ని కేసులు పెట్టిన ఆగేది లేదని మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి రామరపు వెంకటేష్, మచ్చ రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిపల్లి హేమంత్, నగర వర్కింగ్ అధ్యక్షుడు నునవత్ శ్రీనివాస్, నగర నాయకులు సందీప్‌రెడ్డి, బానోత్ సంపత్, వినయ్‌రెడ్డి, ఆదపా సాయి కృష్ణ, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి - అధికారులు ప్రతిరోజు పనులు పరిశీలించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ రోటరీ పార్క్‌లో శనివారం రూ.50 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పట్టణాలు పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు.శంకుస్థాపన చేస్తున్న అభివృద్ధి పనులు గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ప్రతిరోజు పరిశీలించాలని నాణ్యత లోపాలు ఉంటే సంబంధిత గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ దాసరి లావణ్యప్రవీణ్, జగిత్యాల పట్టణంలోని కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కమీషనర్ నరేష్,డిఈ రాజేశ్వర్,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# పంటల భీమా పథకం లేని రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం



- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**సారంగాపూర్,ప్రభాతవార్త :** పంటల భీమా పథకం లేని రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని అర్పపల్లి గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పర్యటించారు.గ్రామంలోని మత్తడి,తూమును పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలోని మత్తడి పనులు పూర్తి చేయకపోవడంతో నీరు మొత్తం రోడ్డు మీదకు చేరి ఊర్లోకి వచ్చిందన్నారు.చెరువుకు తూము మూసి పోయి 3 సంవత్సరాలు అవుతుందన్నారు.తూము తీసేటట్టు ఉంటే ఆ నీరు తూము ద్వారా వెళ్తుండే,నీరు ఊర్లోకే వచ్చేది కాదు అని అన్నారు.తూము,మత్తడి మరమ్మత్తుల పునర్నిర్మాణం చర్యలు తీసుకోకపోవడం ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత తీసుకోవాలని అన్నారు.నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని,వందల ఎకరాలు నీట మునిగాయని,ఇసుక మేటలు వేసి వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు.పంటల భీమా పథకం లేని రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూర్ణచందర్‌రెడ్డి,రైతులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

- ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి
- మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- నష్టపోయిన పంటలను, ముంపునకు గురైన గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే

**ముత్తారం, ప్రభాతవార్త:** భారీ వర్షాలతో మానేరు, గోదావరి ఉప్పొంగి నీట మునిగిన పంటలపై వెంటనే అధికారులచే సర్వే చేయించి, నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ముత్తారం మండలంలో నష్టపోయిన పంటలను, ముంపునకు గురైన గ్రామాలను ఆయన సందర్శించారు. గుర్రాల వాగు వద్ద భారీ వర్షాలకు నీట మునిగిన పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోదావరి, మానేరు భారీ వర్షాల కారణంగా వరద నీటితో ఉప్పొంగి ప్రవహించాయని, దీంతో పరివాహకంగా ఉన్న గ్రామాల్లో ఇండ్లు, పంట పొలాలు నీట మునిగాయని అన్నారు. మానేరు పక్కనే ఉన్న పంటలు ఇసుక మేటలు పెట్టిందని తెలిపారు. గత సంవత్సరం కూడా ఇలానే భారీ వర్షాలతో పంట నష్టపోతే ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతులకు నయా పైసా ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగిన రైతులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కండ్లుండి చూడలేని విధంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. పంట నష్టంపై వెంటనే అధికారులచే సర్వే చేయించాలని, నష్టపోయిన పంటలకు గాను రైతులకు పరిహారం చెల్లించాలని అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల మాజీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ నాయకులు తూటి రఫీ, బియ్యాని శివ కుమార్, కోల విజయ్ గౌడ్, వాజీద్ పాషా, గాదం శ్రీనివాస్, రాపెల్లి లింగయ్య, అనుమ సమ్మయ్య, మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య, మల్యాల బాలు, అనుమ లక్ష్మణ్ తదితరులున్నారు.



# కరీంనగర్ వార్త

# జోరందుకున్న బండి


- జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండిసంజయ్ నియామకం పట్ల హర్షం
- సంబురాల్లో తేలియాడిన బిజేపీ శ్రేణులు
- తెలంగాణ చౌక్‌లో టపాసులు పేల్చి స్వీటు పంపిణీ చేసిన అభిమానులు



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నియమితులైన సందర్భంగా కరీంనగర్‌లో బిజేపీ శ్రేణులు, బండి సంజయ్ అభిమానులు శనివారం సంబురాలు నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణచౌక్‌లో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజేపీ నాయకులు మాట్లాడుతూ ... భారతీయ జనతా పార్టీలో అతి సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, నేడు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన తీరు, ప్రజా ఆశీస్సులతో కార్పొరేటర్ నుండి నేడు కరీంనగర్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్న బండి సంజయ్‌కుమార్ క్షేత్రస్థాయిలో దిగ్విజయ నేత అని కొనియాడారు. బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బిజేపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ పార్టీలో రాణించిన తీరు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా ఆదర్శనీయంగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా బండి సంజయ్‌కుమార్ తన దైన శైలిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని, వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్ ఎలా సేఫ్, ఎందులో సేఫ్

- అంబటి జోజిరెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో వరదల బీభత్సం వల్ల నష్టపోయిన రైతులకి నష్టపోయిన ప్రజలకి పరిహారం ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ పోటీ అభ్యర్థి ప్రెస్ ప్రకటన చేశారు. శనివారం మంత్రి పేపర్లలో కరీంనగర్ సేఫ్ అని చెప్పేసి స్టేట్మెంట్ ఇవ్వడం వల్ల ఎలాంటి సేఫ్ అనే విషయం అర్థమయ్యే విధంగా వివరించాలని, వరదలు వచ్చి కొట్టుకపోలేదని సేఫ్ అంటున్నారా అని, ప్రజలకి ఎక్కడ నష్టం జరిగిందో చూడకుండా, ఎలాంటి పరిశీలన జరగకుండానే కరీంనగర్ సేఫ్ అంటే కరీంనగర్ కొట్టుకుపోలేదనే కదా మీ ఉద్దేశం అని చెప్పేసి ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన ప్రశ్నిస్తున్నామని అన్నారు.

## వాగులో కొట్టుకుపోయి గల్లంతైన రైతు మృతదేహం లభ్యం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** నవాబుపేట గ్రామ వాగు నీటిలో శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు పడి కొట్టుకుపోయి గల్లంతైన ఎడెల్లి రాజయ్య (50) అనే రైతు మృతదేహం శనివారం రోజున అదే వాగులో లభ్యం అయినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఇదే గ్రామానికి చెందిన కాంతాల అజేందర్‌రెడ్డి అనే రైతు వాగు సమీపంలోని తన వ్యవసాయ బావికి విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరణ నిమిత్తం ఎడెల్లి రాజయ్య అనే రైతును సాయం కోరగా తాను సాయం చేయటానికి సిద్ధం అయ్యే క్రమంలో వాగు నీటి ఉధృతి ఎక్కువగా ఉండటం వలన వాగులో కొట్టుకు పోయినట్లు కుటుంబ సభ్యులు తెలుపగా, శుక్రవారం రోజున నుండి గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యల్లో భాగంగా శనివారం రోజున ఉదయం ఇదే వాగులో రాజయ్య మృతదేహం లభ్యం కాగా మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు.

**వాగులు, చెరువులు, కుంటలు నిండుగా ఉన్నాయి జాగ్రత్తలు పాటించాలి...**


చిగురుమామిడి మండలంలో ఇటీవల గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నిండిన వాగులు, కుంటలు, చెరువుల వరద ఉధృతికి దూరంగా ఉండాలని, చేపలు పట్టేవారు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కోరుతున్నారు.



# జమ్మికుంటకు తప్పిన పెను ముప్పు...

## ఆలస్యంగా వెలుగులోకి...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణం 50వేల జనాభాతో నిత్యం వచ్చి పోయే 10వేల మందికి పైచిలుకు జనసంచారంతో కిటకిట లాడుతుంది. గత 5-6 రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పట్టణ సమీపానికి ఆనుకుని ఉన్న నాయిని చెరువు 220ఎకరాల విస్తీర్ణం, 35 ఫీట్ల మందమైన ఆనకట్టతో వందలాది సంవత్సరాలుగా వేలాది పంట పొలాలకు నీరు అందిస్తుంది. వర్షాల తాకిడికి వరద ముంపుకు భయపడిన జనం ఇండ్ల నుండి భయటకు రాలేదు. పైన ఉన్న చెల్పూర్ రెండు చెరువులు నిండి పెద్ద మొత్తంలో మత్తళ్లు పడడంతో నాయిని చెరువు నిండి, ఆరు గంటల పాటు చెరువు కట్టపై భాగం నుండి నీరు ప్రవహిస్తుండడంతో దాన్ని గమనించిన మున్సిపల్ సిబ్బంది, చైర్మన్ రాజేశ్వ ర్రావుకు సమా చారం ఇ చ్చారు. బో రున కురు స్తున్న వ ర్షంలో పది మ ంది ము న్సి పల్ సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ రాజే శ్వర్రావు వరి గడ్డి, చెత్త చెదారం, చెట్ల కొమ్మలు, మండలు అడ్డుపెట్టి ఆరు గంటల పాటు చిన్న చిన్నగా మట్టి తీసుకువచ్చి, కట్టపై మట్టి పోసుకువచ్చి చెరువుకు గండి పడే ప్రమాదాన్ని అడ్డుకోగలిగారు. నాయిని చెరువుకు గండి పడితే కోరపల్లి గ్రామంతో పాటు, వేలాది ఎకరాల పంట పొలాలు కాల్వలుగా మారే ప్రమాదం ఉండేదని, నాయిని చెరువులో నీరు లేకపోతే జమ్మికుంట పట్టణానికి బావులు, బోరు బావుల్లో చుక్క మంచినీరు కూడా లభించదు. చెరువు కట్టమీద నీరు ప్రవహించిన విషయం ప్రజలకు, ప్రభుత్వ అధికార యంత్రాగానికి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ సిబ్బందిని, చైర్మన్ రాజేశ్వర్రావును పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. వీరి కృషితో జమ్మికుంటకు పెను ముప్పు తప్పిపోయింది.

## మల్యాలలో మొహర్రం వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మొహర్రం పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిగా పెద్దపులుల వేషదారుల సందడి నెలకొది. దీంతో శనివారం ఉదయం నుండి పీరిలను దర్శించుకోవడంతో పాటు భక్తులు రాకపోకలతో పాటు పులులు వివిధ వేషాలు అంగడి బజార్ ప్రాంతం దద్దరిల్లింది. ఒకవైపు వర్షాన్ని లెక్క చేయకుండా మరోవైపు యువకులు అత్యుత్సాహంతో పోటాపోటిగా డప్పుచప్పుళ్ళ మధ్య గంతులు వేస్తూ పులి వేషాధరణతో ఆకట్టుకున్నారు. అంతకుముందు వారు పీరీల వద్ద మొక్కులు తీర్చుకున్నారు. పులుల సందడిని, పీరీల ఊరేగింపును పెద్ద సంఖ్యలో ప్రజలు తిలకించారు. దీంతో ప్రధాన రోడ్డుతో పాటు, అంగడి బజార్ గ్రామపంచాయతీ ప్రాంతం రాత్రి వరకు రద్దీతో సందడి నెలకొంది.

## రైతు సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ


బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్వయం కృషి రైతు సంఘ భవన నిర్మాణానికి శనివారం సర్పంచ్ సురేందర్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటైన స్వయం కృషి రైతు సంఘం భవన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో సమావేశాలకు ఇబ్బంది కలగకుండా జరిగిందని, అయితే స్థానిక సర్పంచ్‌ను సంఘం సభ్యులు కలిసి ప్రభుత్వ స్థలాన్ని ఇప్పించాలని కోరగా స్పందించిన సర్పంచ్ పోచమ్మ కాలనీలోని స్థలాన్ని కేటాయించి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కట్టపల్లవి, వార్డు సభ్యులు పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయం వర్షం ఎఫెక్ట్.... క్యూలైన్లు ఖాళీ...!!!

మల్యాల, ప్రభాత వార్త:



ఎప్పుడు రద్దీగా ఉండే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం భారీ వర్షాల ఎఫెక్ట్, మొహర్రం పండుగ వల్ల భక్తుల రద్దీ పూర్తిగా తగ్గిపోయింది. గత నాలుగు రోజులుగా ఏకధాటి వర్షం వల్ల గడప నుండి కాలు బయట పెట్టని స్థితిలో రోడ్లు జలమయమై రవాణా వ్యవస్థ కూడా స్తంభంచడం తోడు పల్లెల్లో పీరిల పండుగ మూలంగా ఆలయంలో భక్తులు తీవ్ర స్థాయిలో తగ్గిపోయారు. దీంతో ఆలయంలోని క్యూలైన్లు పరిసరాలు బోసిబోతున్నాయి. ఎప్పుడైనా ప్రతి శని, మంగళవారం రోజుల్లో శ్రీ స్వామివారి సన్నిధికి వేల సంఖ్యలో వచ్చే భక్తులు ఈ శనివారం కూడా భక్తులు స్వల్పంగానే వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## మంత్రిని కలిసిన జడ్పీటీసీ

బోథ్, ప్రభాతవార్త:



మంత్రి హరీష్‌రావును హైదరాబాద్ తన కార్యాలయంలో శనివారం బోథ్ మండల జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మం డలంలోని నూతన తహసీల్దార్ భవన నిర్మాణం నిధులు మంజూరు గతంలో కోరడం జరిగిందని, జిల్లా అధికారుల సమాచార లోపంతో దానికి బదు లుగా అధికారులు తక్కువ నిధులు మంజూరు చేశారని మంత్రికి విన్నవించారు. అదనుకు గాను మంత్రి హరీశ్‌రావు సానుకూలంగా స్పందించి పునసమీక్షిస్తాని చెప్పడం జరిగిందని, అలాగే గతంలో బోథ్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు గురించి చెప్పడం జరిగిందని, అయితే మంజురైన డిగ్రీ కళాశాల ఇచ్చోడ మండలంలో ఏర్పాటు చేయడం వల్ల స్థానికవిద్యార్థులు పడతారని తెలియజేశారు. దానికి గాను మంత్రి విద్యాశాఖ అధికారులతో చర్చిస్తానని చెప్పడం జరిగిందనిన తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజన్ ప్రక్రియ ప్రారంభించామని మండల కేంద్రంలో ఉన్నటువంటి సామాజిక ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

# హుజూరాబాద్ వార్త



## మొహర్రం పండుగ సందర్భంగా షర్బత్ పంపిణీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ లో శనివారం మొహర్రం 10వ రోజు సందర్భంగా శనివారం ప్రయాణికులకు షర్బత్ పంపిణీ చేశారు. మహా ప్రవక్త మొహమ్మద్ (స.అ) మనవడైన హాజరత్ ఇమామే హుస్సేన్ వారి 72 శిష్యులు 3 రోజులు చుక్కానీరు ముట్టకుండా కర్బలా యుద్ధ మైదానంలో అమరులు కావడం జరిగిందని, వారి వీర మరణాన్ని గుర్తు చేసుకుంటూ మొహర్రం 10వ రోజున షర్బత్ పంచడం ఆనవాయితీ అని వారు తెలిపారు. ఈ పుణ్య కార్యక్రమాన్ని పురస్కరించుకుని జమ్మికుంట కు చెందిన ముస్లీం యువకులు మొహమ్మద్ జాఫర్, జియా ఉల్ అలీ, జమీర్, షాకీర్, అష్రఫ్, జునైద్ లు ఫాతిహాలు సమర్పించిన షర్బత్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యాక్రమంలో ముస్లీం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ నియామకం పట్ల బిజెపి సంబరాలు

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా కి కృతజ్ఞతలు తెలియజేస్తూ బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ బిజెపి వై - సైదాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి జంపాల సంతోష్, ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్, బిజెపి జిల్లా నాయకులు కొలిపాక తిరుపతి, మోర్చాల అధ్యక్షులు నెల్లి శ్రీనివాస్, సందుపట్ల రవీందర్ రెడ్డి, మునిపాలా అశోక్, వెనగంటి రాజు, వంగ సాగర్, గుర్రం ఎల్లయ్య గౌడ్, చారీ, శివనంద రెడ్డి, కృష్ణ ప్రసాద్, రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

## నోరు మూసుకుని పంచాయతీ కార్మికుల నిరసన

మల్యాల, ప్రభాత వార్త:

తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మల్యాల మండలం పంచాయతీ కార్మికులు తమ నిరసనలను వినూత్న రీతిలో జరిపారు. తాము గత 24 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని అందుకు నిరసిస్తూ తాము ఎన్ని నిరసనలు చేపట్టిన పెదవి విప్పకుండా ప్రభుత్వం ఉంటున్నందుకు నిరసనగా వారు ఈ సందర్భంగా తమ నోరు చేతితో మూసుకోని నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోరపూ మల్లేశంతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## రేగుల అశోక్ కు సన్మానం

సైదాపూర్, ప్రభాత వార్త:



వే - సైదాపూర్ మండల ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులుగా రేగుల అశోక్ ఎన్నిక అయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల నాయకులు మాదం స్వామి, బత్తుల లక్ష్మి నారాయణ, బిఆర్ఎస్వీ అధ్యక్షులు దూల సురేష్, సైదాపూర్ 5వ వార్డు మెంబర్ బోనగిరి అనిల్, వేముల సురేష్, సుద్దాల నర్సింగ్, వస్తాదుల సదానందం, రాయిశెట్టి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో ముస్లింల సంక్షేమం

- ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశంలోని ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం 50వ డివిజన్ ఫంక్షన్ హాల్‌లో రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి.రఫీయోద్దిన్ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముస్లిం మైనారిటీలకు తగిన గౌరవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలను కేవలం ఎన్నికల వేల ఓట్లుగానే చూసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ముస్లింల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ చేరికల కమిటీ సభ్యులు జాహిద్ పాషా, కో ఆప్షన్ సభ్యులు రఫీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గణముక్కల తిరుపతి, బాలసాని స్వామి గౌడ్, మంద రమేష్, అక్రం, సిరాజోద్దీన్, అచ్చ వేణు, మునావర్, మీర్ ఫయాజ్, గఫూర్, అలీ, తాజ్, ఎండి.సాజీద్, అతరోద్దీన్ తదితరులున్నారు.




## సనుగులలో వర్షానికి దెబ్బ తిన్న పంటలు

చందుర్తి, ప్రభాతవార్త.



గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు చందుర్తి మండలం సనుగుల గ్రామంలో రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయి. గ్రామం చివరి వరకు ఎల్లంపల్లి కాల్వ నిర్మించగా, ఆ కాల్వ నుంచి నీటి ప్రవాహం కట్ట లింగంపేట గురునాథం చెరువులోకి వెళ్లే కాలువ ద్వారా నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో కాల్వకు గండి పడి గ్రామంలోని బొల్లిపల్లి నాగయ్య, పల్లి దేవరాజు, యామ రవి, దుంపేట్ట శ్రీనివాస్, బొల్లిపల్లి మధు, మహేష్, మల్లయ్య పంట చేనులోకి భారీగా వర్షం నీళ్లు రావడంతో ఇసుక మేటలు పెట్టాయి. రైతుల పొలాల వద్ద కాల్వకు కల్వర్టు నిర్మిస్తే ప్రమాదం తప్పేదని రైతులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాల్వకు మరమ్మత్తులు చేసి, పంట నష్టం జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

## కళాకారులను కించపరిచిన మంత్రి

చందుర్తి, ప్రభాతవార్త.

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్ర కళాకారులను కించపరిచే విధంగా మాట్లాడారని, మంత్రి మాట్లాడిన మాటలను బేషరతుగా వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని చిత్ర కళాకారుల సంఘం రాష్ట్ర కోశాధికారి ఇందూరి మధు డిమాండ్ చేశారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని గోడలపై కలర్లు వేసుకునే వాడని అవహేళనగా మాట్లాడి కళాకారుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఒక మంత్రి హోదాలో ఉండి అలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. గతంఓల మీరు రేషన్ షాపు డీలర్‌గా పని చేసి, ఇప్పుడు మంత్రి అయినప్పుడు లేనిది, చిత్ర కళాకారుడు ఎంపీ అయితే తప్పేంటని ప్రశ్నించారు. రాజకీయ పరంగా ఏదైనా ఉంటే రాజకీయ కోణంలో విమర్శించాలి గానీ, ఇలా వ్యక్తిగత విషయాలపై విమర్శించడం సరికాదని అన్నారు. ఇకనైనా పునరాలోచన చేసుకొని చిత్ర కళాకారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి, గుర్రం మధు పాల్గొన్నారు.

## మంథని ఆర్డీఓను కలిసిన ఎస్ఓటూ జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మంథని ఆర్డీఓ వి.హనుమను సింగరేణి ఆర్జీ 2 ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఆర్డీఓగా పదవీ బాధ్యతలు స్వీకరించచిన సందర్భంగా వారికి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దంపేట గ్రామానికి చెందిన భూసేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై చర్చించారు. ఓసిపి 3 ఉపరితగల బొగ్గు అవసరాల దృష్ట్యా గ్రామానికి సంబంధించిన భూసేకరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని ఆర్డీఓను కోరారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డిప్యూటీ మేనేజర్ ఎస్టేట్స్ సురేష్‌బాబు ఉన్నారు.

## మొహర్రం (పిరీల) పండుగలో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి నియోజక వర్గంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం మొహర్రం (పిరీలు) పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ పండుగ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లింలు సోదరభావంతో మెదులుతూ ఒకరి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ పండుగలను కలిసి మెలిసి జరుపుకోవడం ప్రపంచంలో ఒక్క భారత దేశంలోనే కనిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, నల్ల ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జర్నలిస్టులకు ఇంటి స్థలాల తోపాటు ఇళ్లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రుల్లో పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, తక్షణమే వీటిని నెరవేర్చాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజె ఐజెయు) జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ సిఎం కెసిఆర్‌ను కోరారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆయన శనివారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనికోరుతూ టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణదాస్ అశోక్, దాడుల నివారణ కమిటీ జిల్లా కో కన్వీనర్ చింతకింది చంద్రమొగిలి సంఘం సభ్యులతో కలిసి సిఎం కెసిఆర్‌కు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోసించిన భూమిక అత్యంత కీలకమైందని అన్నారు. ఉద్యమ నేతగా జర్నలిస్టులను ఎన్నోసార్లు ప్రశంసించిన ఆయన సిఎంగా ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల స్థలాలు, అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనల్లో భాగంగా రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా సిఎంకెసిఆర్‌కు పది వేల పోస్టు కార్డులు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజెయు పెద్దపల్లి పట్టణ, మండల అధ్యక్షుడు వీరమల్ల విద్యా సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, కోశాధికారి కొమిరిశెట్టి శ్రీనివాస్, బెజ్జంకి నరేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బోనాల నాగరాజు, కలవేన రాజేందర్, కన్నూరి ఆంజనేయులు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానించిన ట్రాఫిక్ సిఐ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులటు నిర్వహిస్తున్న టి.లింగమూర్తి తాను రోజు విధులటు నిర్వహించే సింగరేణి బంగ్లా పాయింట్ వద్ద ప్రయాణికులు వాహనాల కోసం గంటల తరబడి నిలుచొని ఇబ్బందులు పడుతున్న విషయం గమనించి, అందులో వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు ఎక్కువ సమయం నిలబడలేక ఇబ్బందులు పడుతుండటంతో చలించి తన సొంత ఖర్చులతో ప్రయాణికులు కూర్చొవడానికి వీలుగా సిమెంట్ బల్లాలు వేయించి, శనివారం ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి తాను విధులు నిర్వహించే పాయింట్ వద్ద ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేయించడం గొప్ప విషయమని, ఇంతకు ముందు కూడా ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి, ఇతరులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఒక గొప్ప సేవా కార్యక్రమం చేసిన లింగమూర్తిని సిఐ సన్మానించారు.

## మరమ్మత్తులకు నోచుకోని బచ్చరకుంట చెరువు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో బచ్చరకుంట చెరువు మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో ప్రతి వర్షాకాలం చెరువు నుంచి నీళ్లు వృథాగా పోయి రైతుల పంట పొలాలకు నష్టం వాటిల్లుతుంది. ఈ చెరువుకు మరమ్మత్తులు చేపట్టాలని ప్రతి సంవత్సరం నీటి పారుదల శాఖ అధికారులను కోరినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని సర్పంచ్ నేతికుంట జలపతి తెలిపారు. ఈ చెరుకు మత్తడి సరిగా లేకపోవడంతో కట్ట కోతకు గురవుతుంది. ఈ విషయంపైన నీటి పారుదల శాఖ ఎఈ నవీన్‌ను వివరణ కోరగా, బచ్చరకుంట చెరువు మరమ్మత్తుకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు తెలిపారు.

## ఛలో హైదరాబాద్ యాదవ యుద్ధభేరిని జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



యాదవ యుద్ధభేరి ఆధ్వర్యంలో ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాదవ యుద్ధభేరి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చెలకాని వెంకట యాదవ్ పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని యాదవ సంఘం కార్యాలయంలో ఛలో హైదరాబాద్ యాదవ యుద్ధభేరి కార్యక్రమ పోస్టర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఛలో హైదరాబాద్ యుద్ధ భేరి కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చెలకాని వెంకట యాదవ్‌ను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో దూదిమెట్ల రాజేందర్, బాలరాజ్‌కుమార్, మేకల మల్లేశం, పాతపల్లి రవి కుమార్ యాదవ్, మెండే లింగయ్య, వేముల మురళీధర్, కొమ్ము చందు, ఆవుల రాజేష్, కొమ్ము కుమార్, బోయిని మల్లేష్, ఐలయ్య, జాగిరి రాజయ్య, ముస్కె రవి కుమార్, మామిడి సత్యం తదితరులున్నారు.

## పిరీలను దర్శించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజకవర్గం వీర్లపల్లి గ్రామం వద్ద పిరీలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వారు కోరుకున్న కోరికలను నెరవేర్చాలని వేడుకున్నారు. ఆయన వెంట ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, ఓబిసి సెల్ కార్పొరేషన్ అధ్యక్షుడు గట్ల రమేష్, నాయకులు కొక్కిరాల శ్రీనివాస్, వీరారెడ్డి, సలీం, పెనుకొంటా వెంకటయ్య, కొత్తపల్లి రాజు, వేముల రఘు, కుమార్, పిట్టల రమేష్ తదితరులున్నారు.

# పాఠశాల ఆవరణలోకి మీడియా, విద్యార్థి సంఘాలను రావద్దనడం అప్రజాస్వామికం

**-ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లిసాగర్ యాదవ్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

పాఠశాలల ఆవరణలోకి మీడయా విద్యార్థి సంఘాలు రావద్దని ప్రభుత్వం అనధికార నిషేధాన్ని, ఆంక్షలను తేవడాన్ని తీవ్రంగా వనయతిరే కిస్తున్నామని, విద్యాశాఖ ఆదేశాలు అప్రజా స్వామిక నిర్ణయమని ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లిసాగర్ అన్నారు. విద్యాసంస్థలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహించేది విద్యార్థి సంఘాలు అనే విషయాన్ని విద్యాశాఖ అధికారులు గుర్తించాలని, విద్యా సంస్థలలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించకుండా వాటిని బయటకు రాకుండా కప్పి పుచ్చుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. చాలా ప్రాంతాల్లో పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరాయని, నూతనంగా నిర్మించిన భవనాలు నాణ్యత లోపించి వర్షాలకు ఉరుస్తున్నాయని చుట్టూ చెత్తచెదారంతో పాములు వచ్చే పరిస్థితి ఉందని, మౌలిక వసతులు కనీస సౌకర్యాలు లేవని ఇలాంటి సమస్యలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తే అధికారులు ఇలాంటి తప్పుడు నిర్ణయాలు చేయడం అప్రజాస్వామికం అని విద్యాసంస్థలు ఉన్నన్ని రోజులు మీడియా విద్యార్థి సంఘాలు తప్పకుండా వస్తాయని విద్యార్థులు సమస్యలను వెలికితీసి పోరాటాలు చేస్తాయని,



మీడియాను విద్యార్థి సంఘాలను పాఠశాల్లోకి రావద్దని నిర్ణయాన్ని ఆలోచనను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ అధికారులను అల్లిసాగర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వెంకటేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలి

**వరదలు రాకుండా రాళ్ల వాగు పై కరకట్ట**

**రఘునాథ్ వెరబెల్లి**

మంచిర్యాల, ప్రభాతవార్త



వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రాళ్ల వాగు పై కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేస్తూ బిజేపి మంచిర్యాల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దివాకర్ రావు చేతకాని తనం వల్లనే మూడు సంవత్సరాలుగా మంచిర్యాల పట్టణానికి వరదలు వస్తున్నాయని అన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ ప్రతి ఏడాది పట్టణం మునుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వరదలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జిల్లా పై వివక్ష చూపడమే అవుతుందని అన్నారు. వరదలు రాకుండా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టకపోవడంతో ప్రతి ఏడాది కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో రామ్‌నగర్, ఎల్ఐసి కాలనీ, ఎన్‌టిఆర్ నగర్, పద్మశాలి కాలనీ ప్రజలు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బాధితులకు ఎలాంటి నష్ట పరిహారం చెల్లించడం లేదు. మంచిర్యాల వరద ప్రభావిత ప్రాంతాన్ని ముంపు ప్రాంతాలు గుర్తించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని వారికి ఇతర చోట భూములు చూపాలని అన్నారు. అదే విధంగా అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు తక్షణమే 10వేల రూపాయల సమాయం అందించాలని సర్వే చేసి పూర్తి నష్ట పరిహారం చెల్లించాలి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మరోకసారి వరదలు రాకుండా రాళ్ల వాగు పై పాత మంచిర్యాల బ్రిడ్జి నుండి మాత శిశు కేంద్ర వరకు కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పోనుగటి రంగారావు, పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు, బోమిని హరికృష్ణ, బోద్దున మల్లేష్, రాకేష్ రేణ్వా, ఆకుల సంతోష్, కుచాడి సతీష్, పూదరి రామ్ చందర్, బల్ల రమేష్, అరెందుల శ్రీనివాస్, అశోక్, తిప్పని భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా శాశ్వత ఇండ్ల పట్టాల పంపిణి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి పట్టణంలోని31, 21, 23వ వార్డులో రెండవ విడుతగా సుమారు 13 మంది లబ్దిదారులకు శాశ్వత ఇండ్ల పట్టాలను అందజేసిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ ఛైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ శ్వేత, వైస్ ఛైర్మన్ సుదర్శన్ ఇతర ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించాలి

**మందమర్రిలో ప్రచారం చేస్తున్న భారత్ బచావో వేదిక**

మందమర్రి, ప్రభాతవార్త




రాజ్యాంగాన్ని రక్షంచుకుందాం మనువాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుదాం. దేశంలో ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థ ఏర్పాటుకు కారణమైన అంబేద్కర్ రాజ్యాంగాన్ని లేకుండా చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని భారత్ బచావో వేదిక జిల్లా ఇంచార్జి వి మనోహర్, జె.పోషం, ఎస్.లక్ష్మణ్, రాంబాబు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 30న ఆదివారం పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో అంబేద్కర్ రాజ్యాంగం పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సదస్సుకు హాజరవుతున్న వక్తలు తెలియజేస్తారని చెప్పారు. మనువాద మదోన్మాద శక్తులు హిందూయిజం పేరిట ప్రజల మధ్య సృష్టిస్తున్న ఆకృత్యాలు దాడులు రోజు చూపిస్తూనే ఉన్నామని చెప్పారు. ప్రజలు జీవించడానికి ఉపయోగపడినటువంటి కులాలు, మతాలు ఎవరి కోసం ఎందుకోసం అని ప్రశ్నించారు. అంబేద్కర్ అహర్నిశలు కష్టపడి రాజ్యాం గంలో ప్రజల కోసం పొందుపరిచిన ప్రాథమిక హక్కులను కూడా కాలరాస్తున్నారని ఆవేదన వ్యకతనం చేశారు. మణిపూర్‌లో మంటలు మన కళ్ళముందే కనిపిస్తున్నాయని తెలిపారు. పట్టుమని పదిమందడి లేనటువంటి పెట్టుబడు దారులకు దేశ సంపదనంతా కట్టబెడు తున్నారని చెప్పారు. పాలకులు బడా కార్పొరేట్ పెట్టుబడి దారులకు రెడ్ కార్పొరేట్ వేస్తున్నారని చెప్పారు. సంపన్నులను మరింత సంపన్నులుగా పేదలను మరింత పేదలుగా తీర్చిదిద్దే అటువంటి పైశాచిక విధానాలుగా ప్రవేశపెడుతున్నారని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాల ఎన్డీఏ పాలనలో బ్యాంకులను లూటీ చేసినటు వంటి పెట్టుబడిదారులు దేశం విడిచి విదేశాల్లో తలదాచుకునేలా చేసిందని చెప్పారు. రైల్వే రక్షణ విమా నయం టెలిఫోన్, ఎల్ఐసి తదితర రంగాలను ప్రైవేటుపరం చేసిందని చెప్పారు. ప్రశ్నించే గొంతుల పై ఉక్కు పాదం మోపు తున్నారని తెలిపారు. బావ స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడంతో పాటు దేశాన్ని ప్రేమించే దేశభక్తులుగా అన్ని రాజకీయ పార్టీల ఇతర సంఘాల ఐక్యతతో భారత్ బచావో వేదికను తెలంగాణ ఉద్యమ నేత గాదె ఇన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా కుల సంఘాల నాయకులు సలాం కలీం పాల్గొన్నారు.

## 1 నుండి గాలికుంటు వ్యాధి నివారణ ఉచిత టీకా

**ఆత్మకూర్‌ఎస్, జూలై 29, ప్రభాతవార్త:**

పశువులకు గాలికుంటు నివారణ ఉచిత టీకా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాదికారి వేణుగోపాల్ కోరారు. ఆగస్టు 1 నుండి 30 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో అవాస ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలో 3 బృందాలుగా వూద్య బృందాలు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.




## ఘనంగా సింగరేణి డైరెక్టర్ పా బలరాం నాయక్ ఐఆర్ఎస్ జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి డైరెక్టర్ పా బలరాం నాయక్ ఐఆర్ఎస్ జన్మదిన వేడుకలను సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 140/18 అధ్యక్షులు డాక్టర్ ఎలకటూరి రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర్ రావుల ఆదేశాల మేరకు ఆర్జీ 2 కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కేంద్ర కమిటీ నాయకులు ఇరుగురాల శ్రీనివాస్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యంతో ముందుకు తీసుకు వెళ్తున్న కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాలను అనుసరిస్తూ డైరెక్టర్ పా బలరాం నాయక్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం ఆర్జీ 2 ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్, బ్రాంచి సెక్రటరీ జూపాక ఎనివాస్, ట్రెజరర్ ఈదునూరి మహేందర్, అరకాల శ్రీనివాస్, రత్నం, దేవదాస్, సాంబ శివ, అశయ్య, గౌరవ సలహదారులు జాడి వెంకన్న, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా చుంచు శ్రీకాంత్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణానికి చెందిన తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా నియామకపు ఉత్తర్వులను రాష్ట్ర కో ఆర్డినేటర్ పెట్టం నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా చుంచు శ్రీకాంత్ మాట్లాడుతూ అవకాశమిచ్చిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఛైర్మన్ మన్నె సతీష్, రాష్ట్ర కో ఆర్డినేటర్ పెట్టం నవీన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆయా పార్టీల అధ్యక్షులు మద్దతునివ్వాలని లేఖలు

**బోథ్, ప్రభాతవార్త:**



మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని సమస్త బోథ పట్టణ ప్రజలు చేపట్టిన రిలే దీక్షలు 13రోజుకు చేరుకుంది. శనివారం దీక్షలో కూర్చున్నన సభ్యులు మాట్లాడుతూ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, తరలిపోయిన కార్యాలయాలు తిరిగి వచ్చేలా చూడాలని, శిథిలా వ్యవస్థకు చేరరుకున్న ఆయా కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయా పార్టీల అధ్యక్షులు రెవెన్యూ డివిజన్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని లేఖల్లో పేర్కొన్నారు.

# ఘనంగా సినారె జయంతి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయంలో సినారె 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం తొలుత సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాసంస్థల వ్యవస్థాపక అధ్య క్షులు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ హన్మాజీపేట ముద్దుబిడ్డ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులు, అలాగే వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ గౌరవ ముఖ్య సలహాదారులు డాక్టర్ సినారె 92వ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. వారు రాసిన సినీ పాటలు, లలితగేయాలను, జానపద గీతాలను, ఆయన పాడిన గజల్స్‌ను మనం ఇప్పటికీ వింటూనే ఉన్నామని గుర్తు చేశారు. హన్మాజీపేటలోని గ్రామ చివ రన ఉన్న డాక్టర్ సినారె విగ్రహాన్ని బస్టాండ్ ఆవరణలో నెలకొల్పుట కొరకు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, పుర ప్రముఖులు సహకరించాలనికోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, సమాఖ్య అధ్య క్షులు సావనపల్లి శ్రీనివాస్, సేవాసంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీ



నారాయణ ప్రధాన కార్యదర్శులు వారాల దేవయ్య, వెంపటి సంతోష్ కుమార్, కనపర్తి హన్మాన్లు, గణాచారి సాంబశివ, కేశన్నగారి రాధిక శ్రీకాంత్, ముత్తోజు రమేష్ చారి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, పులి సంపత్‌గౌడ్, వెదిర రవి, వెదిర గణేష్, మిద్దె వినీత్, గుమ్మడి రాజేశంగౌడ్, అన్నారం హరీష్, కనికరపు అనిల్, మామిండ్ల సత్తయ్య, కళాకారులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా ఏఐటీయుసి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



కార్మికులకు అండగా ఏఐటియుసి ఉంటుందని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం కార్మికులు, ఏఐటియుసిలో శనివారం చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల కోసమే సంఘాలు పనిచేస్తున్నాయని వారు తెలిపారు. ఏఐటియుసి సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, పోషవ్వ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న ఈసెట్ ధృవపత్రాల పరిశీలన

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో నేరుగా రెండవ సంవత్సరంలో ప్రవేశాల కొరకు టిఎస్ఈసెట్ 2023లో ర్యాంకులు సాధించిన అభ్యర్థుల ధృవపత్రాలను ఈ నెల 31న పరిశీలించనున్నట్లు అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్ తెలిపారు. జులై 29 నుండి ఆగస్టు 1వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం నింపడం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించుట, సహాయ కేంద్రాన్ని ఎంచుకోవడం, జులై 31 నుండి ఆగస్టు 2 వరకు స్లాట్ బుక్ చేసుకున్న వారి ధృవపత్రాల పరిశీలన, ఆగస్టు 4 వరకు కళాశాల కోర్సులు ఐచ్ఛికాలను ఇచ్చుకోవడం, 4న ఐచ్ఛికాల స్తంభింపజేయడం, ఆగస్టు 8న ఆప్షన్స్ ఇచ్చుకున్న వారికి సీట్లు కేటాయింపు ఆగస్టు 8 నుండి ఆగస్టు 12 వరకు వెబ్‌సైట్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించడం ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ఉంటుందని తెలిపారు.

## రమావత్ సేవానాయక్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షులు

**కొండమల్లేపల్లి, జులై 29 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శనివారం ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆదేశాలమేరకు వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మన కార్యాలయం-మనందరి కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్, గుర్రపు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవా నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్‌రెడ్డి, ఎంపిటిసి రమావత్ జగన్‌నాయక్, ఉపసర్పంచులు సురేష్ యేకుల, మోత్యానాయక్, ముడావత్ మంగ్యానాయక్; అందుగుల ముత్యాలు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎండి ఖధీర్, నాగేంద్ర, మిద్దె శ్రీను, తుకారాం, విఠల్, కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

## తిప్పలమ్మగూడెం బ్రిడ్జి పనులు ముమ్మరం చేయాలి

### జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి

**తిప్పర్తి, జులై 29, ప్రభాతవార్త:** తిప్పలమ్మగూడెం గ్రామం వద్ద నిర్మించే బ్రిడ్జి నిర్మాణ పనులు ముమ్మరం చేసి పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని తిప్పలమ్మగూడెం గ్రామం మీదుగా కన్నేకల్ బిటి రోడ్డు మధ్యలో నిర్మించే బ్రిడ్జి నిర్మాణం పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో తిప్పలమ్మ గూడెం గ్రామ ప్రజలు రైతులు వర్షాకాలంలో బ్రిడ్జి లేకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని బ్రిడ్జి నిర్మాణంతో సమస్య పరిష్కారం అవు తుందన్నారు. త్వరలో తిప్పలమ్మగూడెం నుంచి కనగల్ బిటి రోడ్డు వరకు బిటి రోడ్డు మరియు సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభ మవుతాయని అన్నారు. మండంలోని అన్ని గ్రామ పంచాయతీలో సిసి డ్రైన్లు 90శాతం పూర్తయ్యాయని మిగిలినవి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టేల రమేష్, మర్రిగూడెం సర్పంచ్ జాకటి మోష, శ్రీనివాస్, నాగరాజు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిల్యానాయక్

**దేవరకొండ,29జులై,ప్రభాతవార్త:**
మండలంలోని కొండభీమనపల్లి గ్రామానికి చెందిన ఉడుత మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు ,దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యానాయక్ శనివారం మల్లయ్య దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజి సర్పంచ్ వెంకటయ్య,మాజి ఎంపిటిసి సైదులు, ఉమయ్య, వెంకటేష్,శివ,రమేష్,శంకర్, కొండల్,నాగార్జున,జైపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులు విడుదల చేయాలి

### వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన

**వేములపల్లి, జులై 29 ప్రభాతవార్త**
వానాకాలం పంటలకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న రైతుబంధు పథకం నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని వైస్‌ఎంపిపి పాదూరు గోవర్ధన డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం పంటలకు సంబంధించి రైతు బంధు విధులను పూర్తిస్థాయిలో విడుదల చేయకోవడం వల్ల నాట్లు వేసుకునే రైతులు పెట్టుబడుల కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పంటల పెట్టుబడి కోసం ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. పెట్టుబడులు లేక వెనక్కి నాట్లు వేయడం వలన పంట దిగుబడి తక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. పెట్టుబడి కోసం బయిట అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈసమయంలో ప్రభుత్వం రైతు బంధు పట్ల నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న రైతు బంధు నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిటిసి చల్లబొట్ల చైతన్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పతాని శ్రీను, నాయకులు వడ్డెగాని సైదులు, సంపత్, రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను వెతికి అప్పగించిన వేములవాడ టౌన్ పోలీసులు

**వేములవాడ, ప్రభాతవార్త :**




సిరిసిల్ల పట్టణానికి చెందిన గోవింద్ కిరణ్ అనే వ్యక్తి తన మొబైల్ పోగొట్టుకోగా వేములవాడ పట్టణ పోలీసులు వెతికి బాధితునికి అప్ప గించారు. నూతన టెక్నాలజీ సిఈఐఆర్ సాయంతో బాధితుని వివరాలు నమోదు చేసి ఫోన్‌ను వెతికించి పట్టుకొని అందజేసినట్లు పట్టణ సిఐ కరుణాకర్ తెలిపారు. ఫోన్ పోగొట్టుకున్న బాధజతులు స్టేషన్‌కు వచ్చి దర ఖాస్తు చేసుకొని సిఈఐఆర్ టెక్నాలజీ సేవలు వినియోగించుకోవాలన్నారు.

## జయంతి వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సినారె 92వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్ నరాల శేఖర్, మాజీ సర్పంచులు, మ్యాకల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేందర్, ప్యాక్స్ డైరెక్టర్ కాశ శ్రీనివాస్, వనపర్తి పర్శ రాములు, పులి రవి, వెంకటేశం, ముత్త మహేష్, కూరగాయల శేఖర్, మహేష్, నాగరాజు, అనిల్, శ్రీధర్, సంజీవ్, ప్రవీణ్‌గౌడ్, భగవాన్, మిద్దె వినీత్, బొందిల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌లో మారుతి సాగర్ జన్మదిన వేడుకలు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ జన్మదిన వేడుకలను వేములవాడ టియు డబ్ల్యుజే హెచ్143 ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం పక్షాన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న మారుతి సాగర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, బోగ మధు, కోత్వాల్ శ్రీనివాస్, బుర్ల సందీప్, ప్రదీప్, బాలాజీ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

మంథని - ప్రభాతవార్త



గ్రామ పంచాయితీ సిబ్బంది వేతనాలు పెంచి వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేసి కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయితీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి కోరారు. శనివారం మంథని మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి చేస్తున్న పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని బూటకపు మాటలు చెప్పి మోసం చేశాడని చిన్న ఉద్యోగులపైన అధిక పనిభారం మోపటంతో పాటు వారికి కనీసవేతనాలు కూడ చెల్లించటం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అనవసరమైన ఖర్చులు చేయటానికి నిధులు ఉంటాయి కాని ఇలాంటి చిరు ఉద్యోగులకు వేతనాలు పెంచటనాఇకి నిదులు ఉండవా అని ఆయన ప్రశ్నించాడు. జివో 51ని సవరించి ప్రమాదంలో మృతిచెందిన ఉద్యోగికి రూ. 10లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మల్టిపర్పస్ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గురి_ంచి వారికి పిఆర్సీ విధానాన్ని అమలు చేయయాలన్నారు. గ్రామ పంచాయితీ ఉదో ్యగులకు ఈఎసస్ఐ, పిఎఫ్ లాంటి సదుపాయాలు కల్పించాలన్నారు. పంచాయితీ ఉదో ్యగులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర ్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టుతామనని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, మండల అద్యక్షుడు రాజేందర్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, ఆరె ఓదెలు, చాంద్‌పాషా, బుర్ర రాజు గౌడ్ , ఎడ్ల సంతోష్, కాసిపేట సంతోష్ కనుకుట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సినారె విగ్రహాలను తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలి

మంథని - ప్రభాతవార్త



జ్ఞానపీఠ అవార్డు గ్రహిత సినీ గేయ రచయిత దివంగత సినారె విగ్రహాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో నెలకొల్పాని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. శనివారం సినారె జయంతి వేడుకలను విద్యార్థి యువత కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ సింగిరెడ్డి నారాయణరెడ్డి తెలుగు భాషకు విశిష్ట సేవలను అందించాడని సాహిత్యమే శ్వావ, ధ్యాసగా పరితపించిన వ్యక్తి_ అని ఆయన కొనియాడారు. భావితరాల వారికి గుర్తుండే విధంగా సినారె విగ్రహాలను కరీంనర్, హైదరాబాద్, అమరావతి, విజయవాడ, తిరుపతి లాంటి నగరాల్లో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మంథనిలో కూడ సినారె విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి జడ్పీచైర్మన్ పుట్ట మదును, ముని ్సపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజను కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ నాయకులు తాటి బుచ్చన్నగౌడ్, రామడుగు మారుతిరావు, మేడగోని రాజమౌళిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి నియామకం పట్ల బిజెపి శ్రేణుల హర్షం

మల్యాల, ప్రభాత వార్త:

భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తకు అన్యాయం చేయదని మరోసారి రుజువు చేసిందని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ అన్నారు. సాధారణ కార్యకర్త నుండి కార్పొరేటర్ గా, ఒక ఎంపిగా, రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించిన బండి సంజయ్ కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా హోదా కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్త నుండి కృషి చేసిన వారికి బిజెపి జాతీయ స్థాయి కి తీసుకువస్తుందని తాజాగా బండి సంజయ్ కుమార్ నియామకం ఒక ఉదాహరణ అని, ఇది కేవలం భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్నికైనందున బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, కర్బూజ చక్రం గౌడ్, సాతాల నిఖిల్, కుక్కల మధు, జనగం రాములు, నీలం రవి, కటకం హర్షవర్ధన్, ముత్యాల మధు, బండారి రాజు, సంకుర్తి వేణు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో వంట వార్పుతో నిరసన తెలిపిన జీపి కార్మికులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికులు జేఏసి గా ఏర్పడి చేస్తున్న సమ్మె శనివారానికి 24వ రోజు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం రూ. 19500, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు 51 జీవో ని సవరించడం, పది లక్షల ప్రమాద భీమా కల్పించడంతో పాటు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె చేయడం జరుగుతుందని, నీ ఇప్పటి వరకు ప్రభుత్వం మా పట్ల ఎలాంటి కనికరం చూపించకుండా చర్చలు జరపడం లేదని జమ్మికుంట గాంధీ చౌరస్తాలో వంట వార్పు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి ప్రత్యేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండిగే రవీందర్ రావు, ఆసాల సారయ్య, కె. స్వామి, మహిపాల్ రెడ్డి, సంతోష్, పరశురాములు, రమేష్, ప్రవీణ్, మధుకర్, రాము, సతీష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం పండుగ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మోహరం పండుగ వేడుకల్ని శనివారం ఘనంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో ధర్మపురిలోని పీర్ల మజీద్ నుండి భక్తులు పీర్లను,సవారీలను ఊరేగింపుగా గోదావరి నది వరకు దప్పు చప్పులతో తీసుకెళ్లారు.అనంతర గోదావరి నదిలో నిమజ్జనం చేసి వెనుదిరిగారు.ఉదయం నుండి సాయంత్రం వరకు కొందరు పులి వేషదారణతో ఆటలు ఆడారు.పీర్ల నిమజ్జన సమయంలో భక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు

## పీర్ల వద్ద భక్తుల మొక్కులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మొహర్రం వేడుకలు ముగుస్తున్న నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లోని పీర్ల వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని కానుకలు సమర్పించుకుంటున్నారు.జగిత్యాల పట్టణంలోని మోచి బజార్‌లో నిలిపిన పీర్ల వద్దకు భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.దాంతో నిర్వాహకులు భక్తులకు విభూది అందిస్తున్నారు.ఇదిలా ఉండగా జిల్లాలో గత వారం రోజులుగా కొనసాగుతున్న మోహర్రం వేడుకల్లో స్థానిక ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

# మంథని వార్త

# ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం

మంథని - ప్రభాతవార్త




లయన్స్‌క్లబ్ విజన్ ఆద్వర ్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రిలో మంథని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24మందికి ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ విజన్ కేర్‌అద్యక్షుడు లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. శుక్రవారం నాడు వారికి ప్రత్యేక బస్‌లో కరీంనగర్‌కు తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి శనివారం వారి స్వగ్రామానికి పంపించినట్లు ఆయన తెలిపారు. వీరందరికి ఉచిత రవాణా,భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కాగా ఉచిత కంటి ఆపరేషన్‌కు సహకరిస్తున్న రేకురి_ కంటి ఆసుపత్రి వైస్‌చైర్మన్ లయన్ చిదుర సురేష్‌కు ఆయన కృతజ్ఞ_తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ గౌస్ హుస్సేన్, లయన్ శంషీర్ అలీ పాల్గొన్నారు.

# తొలగిపోయిన వరద ముప్పు

మంథని - ప్రభాతవార్త



మంథని మండలానికి వరద ముప్పు పూర్తిగా తొలగి పోయిందని ప్రజలు భయపడాల్సిన పనిలేదని మంథని ఆర్డీవో హనుమ నాయక్ తెలిపారు. శనివారం మంథని పట్టణంలోని బొక్కలవాగు వంతెన వద్ద ఆ యన వాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని వరద ముపు ్ప లేదని గోదావరి నది మామూలు స్థాయికి చేరుకుందని ఆయన అన్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసి ఏలాంటి ప్రాణహాని జరుగకుండా చూసిన అదికారులను ఆయన అభినందించారు. ఆయన వెంట మంథని తాహసీల్దార్ గిరి, ఆర్ఐలు రాజిరెడ్డి,త్రివేణి, సీనియర్ అసిస్టెంట్ రవిశంకర్, విఆర్ఏ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం మహిళ విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలుగా గంగా భవాని నియామకం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రాంతానికి చెందిన సుక్కల గంగా భవాని కరీంనగర్ బిసి మహిళ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించారు. గంగా భవానిని నియమించినట్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ ఉత్తర్వులు జారీ చేశారు. గంగాభవాని నియామకానికి సహకరించిన బిసి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ చారికి సుక్కల గంగాభవాని కృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</u>

వీర బ్రహ్మోనంద స్వామి ఆశ్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వీర బ్రహ్మోనంద స్వామి ఆశ్రమంలో 48 మంది వృద్ధులకు మొబైల్ మెడికల్ యూనిట్ నిర్వహించడం జరిగింది.దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి రక్తపరీక్షలు,మూత్ర పరీక్షలు నిర్వహించి మెడిసిన్స్,పండ్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ పి.కేశవరెడ్డి,సెక్రటరీ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి,ట్రేజరర్ పి.శ్రీహరి రెడ్డి,డాక్టర్ ఎమ్ఎల్ఎన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.స్థానికంగా సిడిపిఓ వారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.హాస్పిటల్‌కి రానివారి వృద్ధులకు ఇండియన్ సొసైటీ టెక్నిషియన్స్ స్టాఫ్ వృద్ధులకు సేవలు అందించినందుకు వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఇండియన్ రెడ్ క్రాస్



సొసైటీ మొబైల్ మెడికల్ యూనిట్నిరిమోట్ ఏరియాలలో అత్యవసర పరిస్థితుల్లో వృద్ధులకు అనాథలకు సేవలను అందించడానికి ఎప్పుడూ ముందజలో ఉంది.

# బిసి రిజర్వేషన్లు పెంచాలి

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>

బిసి రిజర్వేషన్లు పెంచాలని బిసి నాయకులు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బిసి ముఖ్య నాయకులు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బిసి రిజర్వేషన్లపై తమ వైఖరిని తెలుపాలని డిమాండ్ చేశారు.అనంతరం జనాభా ప్రాతిపదికన బిసి రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని శనివారం బిసి సంఘం నేతలు ఆయన గృహంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అనంతరం కృతజ్ఞతలు తెలియజేశారు.జనాభా ప్రాతిపదికన రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిలను వివిధ పార్టీలు విస్మరిస్తున్నాయని ఎప్పుడో 40 ఏళ్ల కింద ఇచ్చిన 25 శాతం రిజర్వేషన్ ఇంకా అదే కొనసాగిస్తూ బిసిలను సామాజికంగా,రాజకీయంగా విద్యా ఉద్యోగ పరంగా వెనుకబాటుకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా బిసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వివిధ పార్టీలో బిసి నాయకులుగా మంత్రులుగా చలామని



అవుతున్న బిసి నాయకులు కనీసం రిజర్వేషన్లపై మాట్లాడకపోవడం తమ పార్టీలపై ఒత్తిడి తేకపోవడం దురదృష్టకరమని ఈ సందర్భంగా వారు వాపోయారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్,సహా కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,రాష్ట్ర ఉపాధ్యాక్షులు జీకూరి శ్రీహరి,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,న్యాయవాది జాజాల రమేష్,నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,జిల్లా కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించడం మానుకోవాలి

## కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>

నాలుగు దశాబ్దాలా రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్సీ తాటిపల్లి జీవన్‌రెడ్డిని విమర్శించడం మానుకోవాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ సూచించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ పలువురు నేతలతో కలిసి ప్రకటన విడుదల చేశారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన వ్యక్తిగా భావింపబడినప్పటికీ,వారికి ఉన్నటువంటి రాజకీయ అనుభవం,సామాజిక దృక్పథంతో బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పనతోపాటు ముఖ్యంగా యువతకు వాసటగా నిలిచే విధంగా బలహీన వర్గాల నిరుద్యోగులకు,విద్యార్థులకు విద్య,ఉద్యోగాల్లో ప్రస్తుతం అమలు చేయబడుతున్న రిజర్వేషన్లు 25 శాతం నుండి మరింత ప్రోత్సాహకం కోసం 40 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొనటం హర్షణీయమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సైతం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బలహీన వర్గాలకు కనీసం రెండు సీట్లు కేటాయించబడే




విధంగా దాదాపు 40 సీట్లు కేటాయించాలని ఆలోచిస్తున్న తరుణంలో బలహీనవర్గాల పక్షాన నిలబడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోగ శ్రావణికి కేవలం రాజకీయంగా విమర్శించడం దురదృష్టకరమన్నారు.బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయంగా,సామాజికంగా అన్ని రంగాల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యత దక్కేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన తరుణంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జీవన్‌రెడ్డిని సమర్ధించవలసిందిపోయి,విమర్శించడం మానుకోవాలని వెంకటేష్‌గౌడ్ హితవు పలికారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముంజాల రఘువీర్‌గౌడ్,బిసి సెల్ జిల్లా నాయకులు పోతునుక మహేష్,పోతుగంటి శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వ్యవసాయ పనులు

<u>నేరేడుచర్లటౌన్ జూలై 29 ప్రభాతవార్త</u>

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో సాగర్ కాలువ నీరు విడుదల చేయనప్పటికీ బోర్లు, బావులు, చెరువుల కింద వానాకాలం పంట సాగు పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే చాలా మంది రైతులు, నారు పెంచినవారు పొలాన్ని దమ్ము చేసుకొని నాటుపెడుతున్నారు. నాటుకు సిద్ధంకాని వారు, మడులు పెంచిన రైతులు నాటుకు తమ పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. నాటు పెట్టడానికి కూలీల కొరత తీవ్రంగా ఉందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలీల కొరతతో నాటు పెట్టడానికి కూలీల రేటు దాదాపు రెట్టింపు అయినట్లు రైతులు పేర్కొన్నారు. దీంతో నారు పెంచిన రైతులు డ్రం సీడర్‌తో నాటు పెట్టుకుంటున్నారు. మరికొంత మంది రైతులు నాటు పెట్టడానికి బదులు విత్తనాలు చల్లడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ విధానం వలన నారుమడి పెంచాల్సిన అవసరం లేకుండా కూలీలతో పని లేకుండా నాటు పెట్టుకుంటున్నారు. బావులు, బోర్లు, చెరువుల కింద రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కాగా సాగర్ ఆయకట్టు రైతులు కృష్ణ పరివాహక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వలన త్వరితగతిన సాగర్ ప్రాజెక్ట



నుండి సాగునీరు విడుదల అవుతుందని ఆశతో నారుమళ్లు పెంచుకొని వానాకాలం పంట సాగుకు సిద్ధంగా ఉన్నారు. గత వారం వరకు వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటి కనీసం నారుమళ్లకు నీరందక ఇబ్బంది పడ్డ రైతులు ఇటీవల కురిసిన వర్షాలతో వానాకాలం పంట సాగవుతుందని ధీమాతో వ్యవసాయ పనుల్లో అన్నదాతలు నిమగ్నమైనారు.

ధర్మపురి వార్త

# కాంగ్రెస్ ఓబిసి సెల్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షునిగా గట్ల రమేష్

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>



కాంగ్రెస్ ఓబిసి సెల్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షునిగా గట్ల రమేష్ తిరిగి నియమితులయ్యారు. రాష్ట్ర ఓబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ అనుమతితో ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఓబిసి సెల్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షునిగా గట్ల రమేష్‌ను మళ్లీ నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా గట్ల రమేష్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియమావళి పాటిస్తూ పార్టీ బలోపేతానికి పని చేయాలని, బిసిల అందరినీ చైతన్య పరిచి రాబోయే రోజుల్లో రామగుండం నియోజక వర్గంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా బిసిలందరినీ ఏకతాటిపైకి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా తదితరులున్నారు.

# మక్కా యాత్ర అతి పవిత్రంగా, అదృష్టంగా భావిస్తారు

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>



ముస్లింలకు మక్కా యాత్ర చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ అన్నారు. శనివారం స్థానిక 50వ డివిజన్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో మక్కా యాత్రకు వెళ్తున్న షరీఫ్, అలీమ్‌లను రామగుండం ఎమ్మెల్యే చందర్ సన్మానించి, అభినందనలు తెలిపారు. ముస్లింలకు అతి త్వరలోనే షాది ఖానా పనులు పూర్తి అయ్యి అందుబాటులోకి రానుందని అన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, ముస్లిం మత పెద్దలు, నాయకులు అక్రం, సర్వర్, సిరాజోద్దీన్, ఫసీయోద్దిన్, మీర్ ఫయాజ్ అలీ, హమీద్, బిఆర్ఎస్ నాయకులు గణముక్కుల తిరుపతి, మునవర్ గఫూర్ తదితరులున్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలను సద్వినియోగపరుచుకోండి

<u>నేరేడుచర్లటౌన్ జూలై 29 ప్రభాతవార్త</u>

తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అందించే పథకాలను సద్వినియోగపరుచుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణు ల సంక్షేమం కోసం ప్రతి సంవత్సరం రూ.100కోట్లు బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి గాను వివేకానంద విదేశీ విద్యాపథకం, ఔత్సాహిక పారిశ్రామిక రంగం బెస్ట్ స్కీం పథకానికి శ్రీకారం చుట్టి దరఖాసు ్తలు కోరుతుందని ఇట్టి పథకాలకు సంబంధించినదరఖాస్తు పత్రాలను తయారు చేసుకొని ఆగస్ట్ 31వ తారీకులోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ఫణికుమార్‌శర్మ కోరారు.

# వందల కోట్ల స్మార్ట్ సిటీ నిధులు బూడిదల పోసారు

-ప్రణాళిక, నాణ్యత లేని పనులతో కరీంనగర్‌ను అధ్వానంగా మారుస్తున్నారు
-స్మార్ట్ సిటీ పనులు, తీగల వంతెన వద్ద నిర్మాణ లోపాలను తక్షణమే సరిదిద్దాలి
-నాణ్యత ప్రమాణాలు లేని కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలి
-నాణ్యత లేని స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను నిరసిస్తూ బిజేపీ శ్రేణుల ధర్నా

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన నెల రోజులకే పగుళ్ళు భారిన పడ్డ అప్రోచ్ రోడ్డు, సైడ్ వాల్స్, ప్రణాళిక, నాణ్యత లేని స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల నిర్మాణాలను నిరసిస్తూ పనులను నాణ్యత లేకుండా చేపట్టిన అధికారులు, కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ బిజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ బిజేపీ అసెంబ్లీ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణరావు, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ .. కరీంనగర్ నగరానికి తీగల వంతెన తలమానికంగా, మణిహారంగా మారుతుందని ప్రగల్భాలు పలికి రూ.224కోట్లు భారీ వ్యయంతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ప్రారంభించిన నెల రోజులకే అప్రోచ్ రోడ్డు, డివైడర్లకు పగుళ్ళు రావడం, లోపాలు కనపడకుండా కవర్ కప్పి ఉంచడం సిగ్గుచేటన్నారు. కేబుల్ బ్రిడ్జిపై అట్టహాస ప్రకటనలు చేసిన కరీంనగర్ మంత్రి గంగుల కమలాకర్, బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి కేటీఆర్‌లు నాణ్యత లేకుండా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో పగుళ్లను చూస్తే నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని, వందేళ్ళు నిలవాల్సి న నిర్మాణ పనులు నాణ్యత లేని కారణంగా నెల రోజులకే బయట పడ్డాయని ఆయన విమర్శించారు. అలాగే కేంద్రంలోని బిజేపీ మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కరీంనగర్ మంత్రి గంగుల కమలాకర్, కరీంగనర్ నగర పాలక సంస్థ మేయర్ సునీల్‌రావులు, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులపై ప్రణాళిక, అవగాహన లేకుండా చేపడుతున్నారన్నారు. వర్షం పడితే కరీంనగర్ పట్టణం చిత్తడిగా మారుతుందని, స్మార్ట్ సిటీ కింద చేపట్టిన రోడ్లపై వర్షపు నీరు, మురికి నీరు ప్రవహించడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి స్మార్ట్ సిటీ కింద అభివృద్ధి పనులు చేస్తున్న రోడ్లు, మురికి కాలువలు బాగు కాకపోవడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. పట్టణంలోని అనేక ప్రాంతాల్లో ఇళ్ళలోకి వర్షం నీరు చేరిందన్నారు. ప్రతి వర్షాకాలంలో పట్టణంలో అనేక ప్రాంతాలు వరద ముంపుకు గురవుతున్నాయని, దీని నివారణ చర్యలు తీసుకోవాల్సి న మున్సి పల్ యంత్రాంగం ఇంకా ఎన్నేళ్ళు మొద్దు నిద్రలో ఉంటుందని ఆయన విమర్శించారు. నాణ్యత ప్రణాళిక లేకుండా చేపట్టిన స్మార్ట్ సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులు కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కేబుల్ బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్డు, సైడ్ వాల్ నిర్మాణ లోపాలను, స్మార్ట్ సిటీ అభివృద్ధి లోపాలను, నాణ్యత లేకుండా చేపట్టిన పనులను సరిదిద్దడానికి తక్షణం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ ఛేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్ళెం వాసుదేవరెడ్డి, దూబల శ్రీనివాస్, యెన్నం ప్రకాష్, మంథని కిరణ్, లక్ష్మారెడ్డి, అవుదుర్తి శ్రీనివాస్, స్వామి సుధాకర్ పటేల్, బొంతల కళ్యాణ్‌చంద్ర, జానపట్ల స్వామి, కొనగాని శ్రీనివాస్, కచ్చు రవి, జితేందర్, ప్రవీన్, నాంపల్లి శ్రీనివాస్, జాడి బాల్‌రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, సాయికృష్ణ, సంతోష్‌కుమార్, తిరుపతి, మానం గణేష్, రమణారెడ్డి, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్, లడ్డు ముందడ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నిర్మిస్తున్న ఐడివోసి భవనాన్ని సకాలంలో పూర్తి చేయాలి





- జిల్లా కలెక్టర్ బీ.గోపి

**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ఐడీవోసి (ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు కాంప్లెక్స్) భవనాన్ని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బీ.గోపి అన్నారు. శనివారం ప్రస్తుత కలెక్టరేట్ కాంప్లెక్స్, ఐడీవోసి భవన నిర్మాణ పనులను, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆర్ అండ్ బీ అధికారులు, గుత్తేదారులతో కలిసి పరిశీలించారు. ఐడివోసి భవన నిర్మాణ, రెసిడెన్షియల్ క్వార్టర్స్‌కు నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్, నిధుల కేటాయింపు గురించి అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐడివోసి పలు గదులను పరిశీలించిన అనంతరం ప్రస్తుత కలెక్టరేట్ భవనంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యాలయాలను పరిశీలించారు. త్వరలోనే ఐడివోస భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తానని గుత్తేదారు తెలపడంతో తాత్కాలికంగా కలెక్టరేట్‌ను తరలించడం కొరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీఎస్‌ఈ, ఈఈ సాంబశివరావు, తహసిల్దార్ సుధాకర్, స్పోర్ట్స్ అధికారి రాజవీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి విజేత చందనాపూర్ పాఠశాలకు చెందిన దాసరి హర్షితకు మరో అరుదైన అవకాశం

- ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు ఆహ్వానం - డిఇఓ డి.మాధవి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** 9వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తా చాటి జిల్లా పేరును ఇనుమడింపజేసిన జిల్లా విద్యార్థినీకి మరో అరుదైన అవకాశం లభించింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందనాపూర్ విద్యార్థిని దాసరి హర్షిత (10వ తరగతి) నవంబర్ 5 నుంచి 11వ తేదీ వరకు జపాన్ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రదర్శనలో పాల్గొనాలని, ఈ మేరకు ఆహ్వానం అందినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీ వేదికగా నిర్వహించిన 9వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన పోటీలలో జిల్లా నుంచి 4గురు విద్యార్థులు పాల్గొనగా, ఈ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ తమ ప్రతిభతో రాణించి కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు డిఈవో పేర్కొన్నారు. అలాగే గత ఏప్రిల్ 10 నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన 'ఫైన్' కార్యక్రమంలో పాల్గొని సత్తా చాటినట్లు తెలిపారు. మన రాష్ట్రం నుంచి 9వ జాతీయ ప్రదర్శన పోటీలలో విజేతలైన 8 మంది రాష్ట్ర విద్యార్థుల నుంచి ఈ వేడుకలకు మన జిల్లా విద్యార్థినీ కూడా ఎంపిక కావడం విశేషమని అన్నారు. దేశం నలుమూలల నుంచి 7, 8. 9వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డ్సు మనక్ పోటీలలో ్రవిజేతలైన 60 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొంటుండగా, మన రాష్ట్రం నుంచి ఆరుగురు విద్యార్థులున్నారు. జపాన్ ప్రదర్శనకు జిల్లా నుంచి ఎంపిక కావడం పట్ల విద్యార్థినీని, ప్రోత్సహించిన గైడ్ టీచర్ సంపత్ కుమార్‌ను డిఈవో మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు ఈ మేరకు శనివారం నాడు అభినందించారు.



## రాజన్నను దర్శించుకున్న ఎస్పీ నునావత్ ప్రవీణ్ నాయక్



**వేములవాడ, ప్రభాతవార్త :** కరీంనగర్ వాస్తవ్యులు 2018 బ్యాచ్‌కు చెందిన రాజస్థాన్ రాష్ట్రంలోని కుచమన్ జిల్లా ఎస్పీ నునావత్ ప్రవీణ్ నాయక్ శనివారం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎస్పీ దంపతులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా పర్యవేక్షకులు తిరుపతిరావు లడ్డూ ప్రసాదం అందించారు.

## సబ్బితం వాటర్ ఫాల్స్‌ను సందర్శించిన రామగుండం పోలీస్ కమీషనర్

- వాటర్ ఫాల్స్ సందర్శన నిషేధం - ఆహ్లాదం కోసం ప్రమాదాల భారీన పడొద్దు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సబ్బితం వాటర్ ఫాల్స్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ నెల 26న చనిపోయిన మానుపాటి వెంకటేష్ ప్రమాదంకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంకటేష్ మృతదేహాన్ని బయటకు తీసుకు రావడానికి సహకరించిన మాదాసు శ్రీనివాస్, ఆకుల గట్టయ్యలను సిపి అఈభినందించారు. వారిని సత్కరించి, అభినందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సిపి ఆ ప్రాంతంలోని స్థానికులతో మాట్లాడారు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం ఉధృతంగా ఉందని, ప్రజలను సందర్శనకు అనుమతి ఇవ్వడం లేదని, ఆహ్లాదం కోసం వచ్చి ప్రమాదాల భారీన పడవద్దని సూచించారు. సిపి వెంట పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు, పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్, మంథని సిఐ సతీష్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, బసంతనగర్‌ఎస్ఐ వెంకటేష్ తదితరులున్నారు.

## కనపర్తిలో తెగిన రోడ్డుకు శాశ్వత నిర్మాణానికి కృషి చేస్తా

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని కనపర్తి గ్రామ శివారులో ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద ప్రవాహానికి తెగిన రోడ్డు శాశ్వత నిర్మాణానికి కృషి చేస్తామని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని కనపర్తి శివారులో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల వరద ఉధృతికి తెగిన రోడ్డును విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వొడితల సతీష్ బాబు తో కలిసి పరిశీలించారు. రోడ్డు తెగడానికి కారణాలను గ్రామ సర్పంచ్ పర్లపల్లి రమేష్ తో పాటు గ్రామస్థులను అడిగి తెలుసుకొని పంచాయతీ రాజ్, రోడ్డు అధికారులతో ఫోన్ లో మాట్లాడి సకాలంలో పక్కా నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధావా రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సర్పంచులు నీల కుమార్, బండారి ముత్తయ్య, సుజాత కిషన్ రెడ్డి, పోతుల నర్సయ్య, వరలక్ష్మి స్వామి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డితో పాటు మండల నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

